# రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం




2లో...


కరీంనగర్ వార్త

మంగళవారం 27, డిసెంబర్ 2022 | 16 పేజీలు


# సెస్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ జోరు

2లో..





- 15 స్థానాలకు 15 స్థానాల్లో గెలుపు
- ఊహించని తీర్పు నిచ్చిన రైతులు, వినియోగదారులు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జోరు కొనసాగింది. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 15 స్థానాలకు గాను 13 స్థానాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాదించగా మరో రెండు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. సెస్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం వేములవాడలో నిర్వహించగా మొదటి నుంచి ఒకటి రెండు మినహా అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఊహించని విదంగా ముందంజలో ఉన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థుల మద్య తీవ్రమైన పోటీ ఉంటుందని బావించినా అధిక స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.



- బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసిన అందరికి కృతజ్ఞతలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

## సెస్ ఎన్నికల ఫలితాలతో బిజెపిని మరోసారి తిరస్కరించిన ప్రజలు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** బిజెపి ఎన్ని కుయుక్తులు పన్నినా సెస్ ఎన్నికల్లో గెలువలేకపోయిందని మరోసారి తెలంగాణ ప్రజల తిరస్కారానికి గురైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సెస్ ఎన్నికల్లో అడ్డదారిన గెలిచేందుకు బిజెపి సాధారణ ఎన్నికల మాదిరిగా అన్ని ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. బిజెపి కుటిల ప్రయత్నాలను ప్రజలు తిరస్కరించి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారని కెటిఆర్ పెర్కోన్నారు. సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టిన రాజన్న సిరిసిల్ల ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం కెసిఆర్ నాయకత్వంపైన తెలంగాణ ప్రజలకు ఉన్న అపూర్వమైన నమ్మకానికి ఈ విజయం నిదర్శనం అన్నారు.

2లో..

# సింగరేణి డిస్పెన్సరీలో ఇద్దరికి కరోన పాజిటీవ్

**రామగిరి, డిసెంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 సెంటీనరీకాలనీ డిస్పెన్సరీలో ముగ్గురికి కరోన నిర్ధారణ పరీక్షలను వైద్యులు నిర్వహించగా ఇద్దరికి పాజిటీవ్ వచ్చిందని సోమవారం సాయంత్రం 6.30సమయంలో తెలిసింది. అయితే పాజిటీవ్ వచ్చిన ఇద్దరిలో ఒకరు సింగరేణి ఉద్యోగి కాగా, మరొకరు సింగరేణి ఉద్యోగి తల్లికి వచ్చిందని తెలిసింది.



2లో..

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులను కల్పించి పాఠశాలలకు పునఃవైభవం తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం రోజున జగిత్యాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి టిఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



2వ పేజీలో...

# సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జోరు
















మొదటి పేజీ తరువాయి...

సెస్ సంస్థను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ సిరిసిల్ల టౌన్ వన్ దిడ్డి రమాదేవి శ్రీనివాస్, సిరిసిల్ల టౌన్ టూ దార్నం లక్ష్మీనారాయణ, తంగళపల్లి చిక్కాల రామరావు, వీర్నపల్లి మాడుగుల మల్లేశం, ముస్తాబాద్ సందుపట్ల అంజిరెడ్డి, వేములవాడ టౌన్ వన్ నామాల ఉమా, వేములవాడ టౌన్ టూ రేగులపాటి హరిచరణ్‌రావు, రుద్రంగి ఆకుల గంగారాం, గంభీరావుపేట గౌరినేని నారాయణ రావు, కోనరావుపేట దేవరకొండ తిరుపతి, ఇల్లంతకుంట మల్లుగారి రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట వరుస కృష్ణహరి, బోయినపల్లి కొత్తపల్లి సుధాకర్, చందుర్తి మండలం నుంచి పొన్నాల శ్రీనివాసరావు, వేములవాడ రూరల్ మండలంలో ఆకుల దేవరాజు లు గెలుపొందారు. ఎన్నికల అధికారికి బిఆర్ఎస్ అభ్యర్థులు రీ కౌంటింగ్ చేయాలని కోరారు. దీంతో అధికారులు రీ కౌంటింగ్ ప్రారంబించారు. బిజెపి నాయకులు పలుమార్లు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అక్రమాలు చేస్తున్నారంటూ ఆరోపిస్తూ నిరసన తెలిపారు. కాగా ఈ ఎన్నికల్లో మంత్రి కెటిఆర్ మంత్రాంగం ఫలించింది. ప్రతి రోజు మంత్రి కెటిఆర్ అభ్యర్థులతో పాటు నాయకులకు ఫోన్లు చేస్తూ ముందుకు నడిపించారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేస్తే తనకు, కెసిఆర్ వేసినట్లేనని మంత్రి ప్రకటించారు. సెస్ పరిధిలోని రైతులు, వినియోగదారులు ఈ ఎన్నికల్లో ఊహించని విధంగా తీర్పునిచ్చారు. బిజెపి అభ్యర్థులు పలుచోట్ల గెలుస్తారని అంచనాలు ఉండగా అన్ని తలకిందులయ్యాయి. గెలుస్తామనే ధీమాతో కొంత మంది బిజెపి అభ్యర్థులు కౌంటింగ్ వదలి క్యాంపుకు వెళ్లినట్లు తెలిసింది. కౌంటింగ్ కేంద్రంలో మాత్రం బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఎవరు కనిపించలేదు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసులు పెద్ద ఎత్తున బలగాలను మోహరించాయి. కౌంటింగ్ హాల్లో బిజెపి అభ్యర్థుల నాయకులు ఆందోళన నిర్వహించారు. గెలిచిన తరువాత ప్రకటించకుండ ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారి ఎదుట నిరసన తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కౌంటింగ్ కేంద్రంలో పరిస్థితిని పర్యవేక్షించారు.





# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...

అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య పెంచడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గొప్పదని,టీఆర్టీఎఫ్ పక్షాన కోరిన ఉద్యోగుల వెల్నేస్ సెంటర్ ఏర్పాటుకు తను ఎమ్మెల్యే ఇద్దరం కలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి ఈనెల 5వ తేదీనా మంత్రి పర్యటనలో ప్రకటించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో టీఆర్టీఎఫ్ కృషి అ నీ ర్వ చ నీ య ం వ ం ని పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉత్తేజం వంటి కార్యక్రమం చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు, పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ రమణరావు,కౌన్సిలర్ శివ కేసరిబాబు, భోగ ప్రవీణ్, డా.శ్రీధర్, యంఏ ఆరిఫ్, ముకేష్ ఖన్నా, కూతురు శేఖర్, తిరుమలయ్య,టీఆర్టీఎఫ్ సంఘం రాష్ట్ర నాయకులు గజబీంకర్ గోవర్ధన్, బోలె చిన్నయ్య,గంగుల రణదీర్, ముక్కెర శేఖర్,జిల్లా బాధ్యులు ఒడెల శేఖర్, నమియోద్దీన్, రవీందర్, సతీష్‌గౌడ్, రాజ్‌కిషోర్, ప్రవీణ్, సతీష్, హరీష్,లి ంగమూర్తి,మండల బాధ్యులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

**- స్వామివారిని దర్శించుకున్న 25 వేల మంది భక్తులు**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సెస్ ఎన్నికల ఫలితాలతో బిజెపిని మరోసారి తిరస్కరించిన ప్రజలు

మొదటి పేజీ తరువాయి...



తమ ప్రభుత్వం రైతన్నలు, నేతన్నలు, దళిత, గిరిజనులకు, కుల వృత్తులకు అందిస్తున్న విద్యుత్ సంక్షేమ కార్యక్రమాలకు వారిచ్చిన జనామోదం అని తెలిపారు. ఈ ఎన్నికల విజయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై, ప్రభుత్వంపైన మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ గెలుపుతో ఉప్పొంగిపోకుండ సెస్ పరిధిలో మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల కల్పన లాంటి కార్యక్రమాలపై దృష్టి పెడతామని తెలిపారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు కూడ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి డిస్పెన్సరీలో ఇద్దరికి

# కరోన పాజిటీవ్

మొదటి పేజీ తరువాయి...

దీనిపై వివరణకు ఆర్జీ3, ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పోద్దారును 6.46 నిమిషాలకు సంప్రదించగా డిస్పెన్సరీ వైద్యాధికారి కళ్యాణి చక్రవర్తి తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరికి కరోన పాజిటీవ్ వచ్చింది నిజమేనని నిర్ధారించారు.

# జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ పనులకు శ్రీకారం

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

మహబూబాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:

నిత్యం పట్టణ ప్రజలు జిల్లా కేంద్రం నుండి దూర ప్రాంతాలకు వాకింగ్ వెళ్లడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో సౌకర్యంగా ఉండేందుకుగాను మున్సిపల్ పరిధిలో 11వ వార్డు ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మున్సిపల్ సాధారణ నిధులు ఏడు లక్షల యాభై వేలతో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులకు అలాగే నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, వార్డు కౌన్సిలర్ గుగులోతు బాలు నాయక్, మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య, రవీంద్ర గుప్తా, చిదిరాల శరత్, మందుల రఘు, ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్,ప్రభాతవార్త:**

దేశ రాజకీయాల్లో పోరాటాల చరిత్ర గలిగిన పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ) అని, కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు.సిపిఐ 98వ ఆవిర్బావ దినోత్సవ వేడుకల్లో భాగంగా,సోమవారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి బద్దం ఎల్లారెడ్డి భవన్ వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925న కాన్పూర్‌లో సిపిఐ పార్టీ ఆవిర్బావించిందని తెలిపారు.దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యావాదుల అణిచివేత వల్ల విసిగిపోయిన ప్రజలకు, అండగా నిలబడలనే ఉద్దేశ్యంతో నాడు సిపిఐ రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు.1940లో దేశ వ్యాప్తంగా,ఇతర పార్టీలకు ప్రత్యామ్నాయంగా సిపిఐ నిలిచిందని పేర్కొన్నారు.దోపిడి రహిత సమాజం కోసం,కార్మిక,కర్షక శ్రేయస్సుకై మార్క్సిజం సిద్ధాంతాన్ని ఆచరిస్తూ సిపిఐ ముందుకు సాగుతుందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి వేసాయని అగ్రహం వ్యక్తం చేశారు. దేశ,రాష్ట్ర సంపదను దోపిడి, పెట్టుబడి దారులకు పంచి పెడుతున్నరని ఆరోపించారు. ప్రజస్వామ్య పద్దతిలో రైతుల, కార్మికుల, మహిళల, ప్రజల హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో సిపిఐ పార్టీ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కేధారి, సృజన్ కుమార్, సమ్మయ్య, రాజిరెడ్డి,కిన్నార మల్లవ్వ, పద్మ,బూడిద సదాశివ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### మద్దుట్ల సర్పంచ్ ఇంటిపై దాడికి యత్నం

**-- పలువురి పై కేసు నమోదు**

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం మద్దుట్ల గ్రామ సర్పంచ్ కెల్లెటి మల్లమ్మ ఇంటిపై దాడికి యత్నించిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు సోమవారం మల్యాల మంద చిరంజీవి తెలిపారు. గ్రామానికి చెందిన బండపల్లి సాగర్ (27) కు చెందిన భూములకు సంబంధించి పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని, ఆదివారం రాత్రి సాగర్ తన సంబంధికులైన బండపల్లి గంగన్న, బండపల్లి స్వప్న, బండపల్లి లక్ష్మితో పాటు హిమతరావు పేటకు చెందిన మల్లేశంను వెంట బెట్టుకుని గొడ్డలితో వచ్చి బండ బూతులు తిడుతూ దాడికి ప్రయత్నించి చంపుతామని బెదిరించారని సర్పంచ్ కోడలు వైష్ణవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## యూత్‌కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా దేవేందర్

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



మంథని మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కొయ్యల దేవేందర్‌ను నియమించగా సోమవారం ఏఐసిసి కార్యదరి ్శ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామాక పత్రాన్ని అందుకున్నారు. మండల ఉపాధ్యక్షునిగా మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ నియమించగా నియామాక పత్రాన్ని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు మాట్లాడుతూ మంథని మండలంలో యూత్‌కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలని రాబోయే రోజుల్లో యువతను ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, పోగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం అందిస్తున్నది ప్రదాని మోడి

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

**చొప్పదండి ప్రభాతవార్త:**



భారత ప్రధాని నరేంద్రమోడి నిరుపేద దప్రజలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యాన్ని అందిస్తున్నారని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. పేద ప్రజలకోసం ప్రవేశపెట్టిన గరిబు కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఒక్కరికి ఐదుకిలోల బియ్యం ఇచ్చిన ఘనత మోడి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దీనిని మోడి నిరుపేదల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ 2023 డిసెంబర్ వరకు పొడగించినట్లు తెలిపారు. మోడి హయంలో నిరుపేదలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రానున్నది మోడి ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అద్యక్షునిగా ఎజాజ్

**మంథని - ప్రభాతవార్త**



మంథని కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అద్యక్షునిగా ఎండి ఎజాజ్‌ను నియమించగా ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సోమవారం నియామాకపత్రం అందించారు. జిల్లా మైనార్టీసెల్ అద్యక్షుడు అక్బర్ అలీ సూచన మేరకు మండల మైనార్టీసెల్ అద్యక్షుడు అబ్దుల్ అలీమ్ నియామాక పత్రాన్ని ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందించారు. కాగా ఎజాజ్ నియామాకం పట్ల మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, మైనార్టీ అద్యక్షుడు అలీం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుని ఆత్మహత్య

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గంగనవేణి లింగయ్య (55)అనే వృద్ధుడు ఆదివారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం లింగయ్య గత కొంత కాలంగా పక్షవాతం, బీపీతో బాధపడుతున్నాడన్నారు. జీవితంపై విరక్తి చెందిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య గంగనవేణి గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్ఐ హసన్ అహ్మద్ తెలిపారు. మృతునికి భార్యతో పాటూ కొడుకు, కూతుర్లున్నారు.

## నేడు ఎలిగేడులో ఆరోగ్య ఉచిత మెడికల్ క్యాంపు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం ఉచిత ఆరోగ్యశ్రీ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని సర్పంచి బూర్ల సింధుజ తెలిపారు. కరీంనగర్ ఆదర్శ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ బచ్చు హరికృష్ణ,ఎంబిబిఎస్ డిఆర్‌తో డాక్టర్ సుహాసిని, స్త్రీల వ్యాధుల నిపుణురాలు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేశ ప్రజలు సుభిక్షం కోసమే టిఆర్ఎస్ పార్టీ

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



దేశ ప్రజల సుభిక్షం కోసమే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్లో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఫలాలు దేశ ప్రజలకు అందరికీ అందే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీకి బదులు టిఆర్ఎస్ పార్టీని ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్లు ప్రజలకు అందుబాటులో ఉండి తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలానికి వేసవికాలం పంటకు హుస్సేన్ మే వాగులో ఎప్పుడు ప్రవహిస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. కాల్వశ్రీరాంపూర్,ఓదెల మండలాల ప్రజలు పెద్దపల్లికి రావడం పోవడం ఇబ్బంది కలుగుతుంది.కలుగుతున్న రైల్వే గేటు సమస్యలు తీరబోతున్నాయి. పెద్దపల్లి ఓవర్ బ్రిడ్జి పనులు మొదలు ఉందో ప్రజలందరూ గమనించాలన్నారు. సీసీ రోడ్లు ఆయా గ్రామాలలో 80 శాతం పూర్తయినట్లు వారు తెలిపారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల నుండి సుమారు 400 మంది పైగా తెరాస పార్టీలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరారు. నూతనంగా వచ్చిన కార్యకర్తలను సాధారణంగా కండువాళ్ళతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొము రయ్య, రైతు బంధు మండలా ధ్యక్షుడు నిదానపురం దేవయ్య ,ఎఎంసీ చైర్మన్ కొట్టే సుజాత- రవి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష- అనిల్,పిఎసిఎస్ చైర్మన్‌లు చదువు రామ చంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం,కో ఆప్షన్ ఇబ్రహీం,వైస్ చైర్మన్‌లు సంధ్య- వెంకటిరెడ్డి, భూషి సదాశివరెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మన్ రామచంద్రా రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి,యూత్ మండలాధ్యక్షుడు నూనెటి కుమార్,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి-రాజు, ఎంపీటీసీ సువర్ణ- చంద్రు, ఉపసర్పంచ్ కరుణాకర్ రావు,మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ,ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## పిఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా కె. రాంరెడ్డి

**చొప్పదండి ప్రబాతవార్త:**



పిఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా మండల పరిదిలోని చాకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షులు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన జిల్లా అద్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి, చొప్పదండి మండల అద్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి ఎం. పవన్ కుమార్, ప్రభాకర్, జలపతి, ఏసుదాసు, నాగభూషణం, మహిపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, అనిత, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

భారతకమ్యూనిస్టు పార్టీ 98వ అవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మంథనిలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్తానిక గాంధీచౌక్‌వద్ద పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకుడు గౌతమ్ గోవర్దన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను, త్యాగాలను వివరించారు. మనరాష్ట్రంలో తెలంగాణ సాయుధపోరాట కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ ఆరోజుల్లో నిరుపేద రైతులకు పదివేల ఎకరాల భూమిని ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజా సమస్యల సాదనకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల



కార్మిక వ్యతిరేక విధానాలపైన పోరాటం చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3ఎకరాల భూమి ఇస్తానని అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి ఇవ్వటం లేదని స్వంత స్థలం ఉన్నవారికి ఇండ్లు కట్టుకోవటానికి రూ.3లక్షలు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయటం లేదన్నారు. అదేవిధంగా దళితబందు పథకంలో రాజకీయ జోక్యం లేకుండ చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుడు పుప్పాల సత్యనారాయణ ఆధ్వర ంలో జరిగిన ఈ కార ్యక్రమంలో ఎరుకల శంకర్, రాకేశ్, తొండ ్ల సమ్మయ్య, బందెల ఓదెలు, దూడపాక శంకర్, నర్స య్య, కొంతం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



## చెక్‌బౌన్స్ కేసులో తుదితీర్పు

మంథని - ప్రభాతవార్త

చెక్‌బౌన్స్ కేసులో డబ్బులు చెల్లించాలని తుది తీర్పును మంథని అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ స్వాతిగౌడ్ సోమవారం వెల్లడించారు. వివరాల్లోకి వెలితే రామినేని అశోక్ అనే వ ్యక్తి వద్ద ఆదిలక్ష్మి రూ.4లక్షలు అప్పుగా తీసుకుని చెక్కు ఇవ్వగా ఆ చెక్కు బ్యాంకులో వేయగా బౌన్స్ కావటంలో దీనితో అశోక్ తన న్యాయవాది దండేపల్లి విజయ్‌కుమార్ ద్వార కోర్టును ఆశ్రయించగా వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి భాదితునికి నెల రోజుల లోపు రూ.4లక్షలు చెల్లించాలని లేనిపక్షంలో జైలు శిక్ష విధించటం జరుగుతుందని తుదితీర్పు వెల్లడించారు.

## ఘనంగా శివలింగ ప్రతిష్టాపన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో గల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరాజరాజేశ్వరస్వామి సహిత శివలింగ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యహావచనం, పుష్పాధివాసం, ఫలాధివాసం, మహా మృత్యుంజయ హోమం, విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ ప్రతిష్టాపణలో పాల్గొన్న భక్తులకు పట్టణానికి చెందిన పల్లెర్ల రమేష్-వజ్రమాల దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మున్సి పల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉద్దంటి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు గాండ్లోజి రాజయ్య, అన ్నం హరీష్, సామల్ల గంగనర్సు-నర్స య్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కనుల పండువగా పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సమీపంలో గల శ్రీదుర్గా దేవాలయం ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్పస్వామి ఉత్స వమూర్తుకి పంచామృతాభిషేకాలు, ప్రత్యేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు సురభి నవీన్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పడిపూజ నిర్వాహకులు, కౌన్సి లర్ పెండెం గణేష్ మాట్లాడుతూ గడపలోనే కులం, గడపదాటితే హిందువులం అని యోధులు, వీరులు జన్మనిచ్చిన ఈ నేలలో విషపు వృక్షపు పండగలని జరుపుకోకూడదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండి మన సంప్రదాయాల్ని నేర్పించాలని, హిందూ ధార్మిక కార్యక్రమం ఏది జరిగి అట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఆలయ ఆవరణలో చేపట్టిన పడిపూజ భక్తులు, అయ్యప్పస్వాముల నామస్మరణతో మారుమ్రోగింది. ఈ పూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాపరులకు, భక్తులకు అల్పహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీఅయ్యప్ప జాతర

### ముస్తాబైన ఆలయం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట పై గల శ్రీఅయ ్యప్పస్వామి, జ్ఞానసరస్వతీ మాత ఆలయం శ్రీఅయ్యప్పస్వామి జాతరకు ముస్తాబైంది. ప్రతి సంవత్స రం డిసెంబర్ 27న శ్రీఅయ్యప్ప ఆలయంలో స్వామి జాతర, ప్రత్యేక పూజలు, మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ, ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ, దివ్య పదునెట్టాంబడి, మహిషి సంహారం ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృఫకు పాత్రులు కావాలని కోరారు.

## నూతన గ్రంథాలయం ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల మండలంలో నూతనంగా ఏర్పడిన బీమారం మండలంలోని కాచారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు యువతకు ఎంతో ఉపయోగపడుతాయని, ఎన్నో పోటీ పరీక్షలకు గ్రంథాలయాల్లో స్టడి మెటిరీయల్స్ అందుబాటులో ఉంటాని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సురేష్, ఉప సర్పంచ్ ఎన్నమనేని సాయికృష్ణరావు, ఎంపీటీసీ మ్యాదరి లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అబ్దుల వాజిద్, వార్డు సభ్యులు ముత్యాల రాజు, శేఖర్, మల్లేశం, ఆనందం, రాజన్న, ఏపీయం రాజన్న, సీసీ శ్రీనివాస్, ఆశావర్కరు , అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ఓడేడు కారోబార్‌కు పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు కారోబార్ అక్కపాక ప్రభాకర్ తల్లి ఇటీవల మరణించింది. కాగా సోమవారం కారోబార్ల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్ అక్కపాక ప్రభాకర్‌ను, ఆయన కుటుంబ సభ ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ముందుగా ప్రభాకర్ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కారోబార్లు శంకరయ్య, సతీష్, రజనీకాంత్, సతీష్, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ తదితరులున్నారు.

## రెడ్డి సేవా సంక్షేమసంఘ భవనాన్ని పరిశీలించిన జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సి పల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సంక్షేమసంఘం భవనాన్ని సోమవారం జడీ ్పచైర్మన్ పుట్ట మధు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదవారిని అండగా ఉండాలన్నారు. అనంతరం రాజా బహుదూర్ వెంకటరామరెడ్డి విగ్రహా ప్రతిషా ్టపనకు స్థలం పరిశీలించారు. ఆయన వెంట మున్సి పల్ చైర్‌పర్స న్ పుట్ట శైలజ, రెడ్డి సంఘం అద్యక్షుడు ఎంఎస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, మురళీధర్‌రెడ్డి, నారయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డితోపాటు రెడ్డి సంఘం సభ్యులు ఉన్నారు.

## సంఘంలో ఘోష్‌తో జాతీయ బావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం

### : జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు

రాయికల్, ప్రభాతవార్త



ఆర్ఎస్ఎస్‌లో నిత్యశాఖ, ఘోష్ వాదనల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం జరుగుతుందని, ప్రాచీన జాతీయ కుటుంబ జీవన విధానం ప్రపంచానికి ఆదర్శమని, చివరి శ్వాస వరకు దేశ హితమే స ్వయం సేవకుల ధ్యేయమని జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆర్ఆర్ గార్డెన్‌లో రెండు రోజుల పాటూ జరిగిన సమారోహ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రాచీన భారతీయ కుటుంబ జీవనం ప్రపంచానికి ఆదర్శమని, హిందూ జాతీయత, సంఘటన, ఐక్యత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ దేవదాస్, సిద్ద గంగరాజం, భానుచందర్, లోకేష్, మల్లేశం, సత్యం, రవీందర్, మల్లారెడ్డి, సాయికుమార్, స్వామి, ముత్యంరాజు, మోహన్, జలపతిరెడ్డి, భీమరాజు, జలేందర్ గంగాధర్, రమేష్, ప్రదీప్, సంజీవ్, శ్రీనివాస్, నారాయణ, సతీష్, ఆనందం, లక్ష్మీనారాయణ,తిరుపతి, జితేందర్, సాయికృష్ణ, స్వయం సేవకులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులు ఇవ్వాలనే నిర్ణయంపై హర్షం

## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు

జగిత్యాల,ప్రభాతవార్త :



ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు ఇవ్వాలనే నిర్ణయంపై ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల విద్యా ర్థులకు టై,బెల్టులు, బ్యాగులు, పలకలు, బలపం, నోట్ బుక్స్ ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాలుగా నివేదికలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి,పాఠశాల విద్యా కమీషనర్‌కు రిప్రెజెంట్లు,నివేదికలు వారి యొక్క ప్రాతినిధ్య మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా ర్థులకు ఉచితంగా టై,బెల్టు,షూస్,బ్యాగులు అంద జేయడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీ యమన్నారు. జగిత్యాల జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం,జగిత్యాల జిల్లా కార్యవర్గం మెట్‌పల్లి ఆరోరా కాలేజ్‌లో జరిగిన సమావేశంలో మాట్లా డుతూ ముందుచూపు తోటి ప్రభుత్వ పాఠశాలలో స్కా వెంజర్లు సన్న బియ్యం, తదితర గ్రామీణ ప్రాంత పేద విద్యా ర్థులకు అవసరమయ్యే అన్ని విధాల ఆలోచనలు చేసినామని, ప్రభుత్వం అట్టి అన్ని వసతులతో అన్ని సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య, గోవింద్ నాయక్, రాజేష్ నాయక్, తిరుపతి, రమేష్, విజయ్, శంకర్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలలో అయ్యప్ప మండల పూజ

## ఆలయ ఆవరణలో మహిశి సంహారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాలలో అపర శబరిమలగా వెలిసిన అయ్యప్ప ఆలయంలో నేడు మంగళవారం మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అయ్యప్ప సేవా సంఘం ట్రస్ట్ సభ్యులు తెలిపారు.అయ్యప్ప జాతరకు గానూ అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.మంగళవారం ఉదయం గణపతి హోమం,నగర సంకీర్తన,మార్కాండేయ దేవాలయం నుండి తిరువాభరనముల ఊరేగింపు,అయ్యప్ప స్వాములచే మూల విరాట్టుకు అభిషేకం, మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఉదయం 10 గంటలకు మెట్ల పూజను స్వాములచే పడిపూజ అంగరంగ వైభవంగా,భక్తి శ్రద్ధలతో,భక్తుల భజనలతో అయ్యప్ప స్వాముల శరణ్ ఘోషతో నిర్వహిస్తామని వివరించారు.అలాగే 18 మంది అయ్యప్ప స్వాములకు గురుదండ బహుకరించడం జరుగుతుందని,మధ్యాహ్నం ఆలయ ఆవరణలో మహిషి సంహారం చేయనున్నట్లు,పడిపూజ కార్యక్ర మంలో పాల్గొన్న భక్తులకు,స్వాములకు,అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ మండల పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# మాదిగ మహిళ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

## ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మాదిగ మహిళ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం అన్నారు.పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామానికి చెందిన బిడుదుల సాయమ్మకు చెందిన 28 గంటల భూమిని ఆధారంగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు.అయితే పక్కనే ఉన్న కాపు కులానికి చెందిన నీరటి వెంకటేష్ ఆమె భూమిని కొంత ఆక్రమించి గత రెండేళ్ల నుండి అధికార పార్టీ నాయకుల అండదండాలు చూసుకొని,వారిని ఇబ్బంది పెడుతున్నారని బాధితురాలు వాపోయింది.ఈ సంఘటన జరిగి ఇన్ని రోజులైన నిందితులపై చర్యలు తీసుకోకపోగా ఆమెను బెదిరింపులకు గురి చేస్తున్నారు. పలకడం వెనుక పెగడపల్లి మండలానికి చెందిన తెరాస పార్టీ అగ్రనాయకుని హస్తం అండదండాలు ఉన్నాయని తెలుస్తుందన్నారు.బాధితురాలు అయిన మాదిగ మహిళ సాయవ్వకు న్యాయం జరగకపోతే ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ అండగా ఉండి పోరాడుతుందని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమల గంగారాం అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి సతీష్,జిల్లా ప్రచార కార్యదర్శి బోనగిరి కిషన్,పొడిటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి,ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో సోమవారం నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొని అనంతరం ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ ఫలాలు దేశ ప్రజలందరికీ అందాలనే ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అది గణపతిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిఎం కమిటీ సభ్యునికి ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ ఆర్జీ 1 జిఎం కమిటీ సభ్యునిగా నియమితులైన జనగామ శ్రీనివాస్ గౌడ్‌ను ఓసిపి 5 గనిపై ఉద్యోగులు, టిబిజికెఎస్ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం గనిపై జరిగిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ నేరెళ్ల సదయ్య ఆధ్వర్యంలో ఉ ద్యోగులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులు జనగామ శ్రీనివాస్ గౌడ్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా ఏరియా ఉపాధ్యక్షులు గంధ్ర దామోదర్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జావిద్ పాషా హాజరై పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జనగామ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గుర్తింపు సంఘంలో కార్మికుల సమస్యలపై చర్చించేందుకు జిఎం స్థాయిలో మాట్లాడే అవకాశం కల్పించిన అగ్రనాయకత్వం టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు మంద రమేష్, నాయకులు పోలాడి శ్రీనివాస రావు, ఆర్.తిరుపతి, ఎం.భగవాన్ రెడ్డి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ఉదయ భాను, రవీందర్ రెడ్డి, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో కార్మికులున్నారు.

# రాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

శీతాకాలపు విడిది కోసం హైదారబాద్‌కు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు మర్యాదపూర్వకంగా సోమవారం సిఎం కేసీఆర్ స్వాగతం పలికారు. అనంతరం సిఎం కేసీఆర్ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ను పరిచయం చేయగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ పరిధిలోని ఎస్సీ హాస్టల్ వద్ద ఉన్న అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు గతంలో కంటే ఇప్పుడు అధికంగా సర్వీస్ కనెక్షన్లు ఇచ్చారని, దీంతో లోవోల్టేజీ సమస్య వస్తుందని, దీంతో ఇబ్బం దులు ఎదురవు తున్నాయని పేర్కొంటూ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కమాన్‌పూర్ ఎఇకి రైతులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో సాగర్ల శ్రీనివాస్, తోడేటి సమ్మయ్య, సాగర్ల కనకయ్య, తోడేటి కనకయ్య, అనవేన మధునమ్మ, తోడేటి పోశాలు, అనవేన రాయమల్లు, అనవేన రాజేశం, అనవేన రాయమల్లు, అనవేన లింగయ్య, సాగర్ల కనకయ్య, యాదగిరి మల్లేష్ తదితరులున్నారు.

# కుల వృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం తోడ్పాటు

## జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని వెల్గటూర్ జడ్పిటిసి బి.సుధారాణిరామస్వామి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి జలాశయంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రొయ్య పిల్లలను జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి మత్స్యశాఖ అధికారులతో కలిసి రొయ్య పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల వృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం కేసిఆర్ ప్రభుత్వం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 2014 నుండి ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో గంగపుత్రులు,ముదిరాజ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని జడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్,రవితేజ,డిఎఫ్ఓఎల్ రాజనర్సయ్య,డిఎఫ్ఓ దామోధర్,సభ్యులు రాజేష్,తిరుపతి,సురేష్,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని జూలపల్లికి చెందిన సాగర్ల మల్లేష్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా 17వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. సోమవారం జూలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో లబ్ధిదారునికి కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పొలుదాసరి సాయి కుమార్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ , జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పోలుదాసరి వినోద్, వార్డు సభ్యులు బండ రాయలింగు, బిరుకుల గణపతి, మేరుగు వెంకటేశ్వర్లు, పులి లక్ష్మణ్‌తోపాటు పలువురున్నారు.

మెటుపల్లి వార్త

# నాణ్యత ప్రమాణాలతో షాధీఖానా నిర్మాణ పనులను చేపట్టాలి

### -మెట్‌పల్లి మార్కజీ ఇంతెజామీ కమిటి అధ్యక్షుడు ఖుతుబోద్దిన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

నాణ్యత ప్రమాణాలతో షాధీఖానా నిర్మాణ పనులను చేపట్టాలని మెట్‌పల్లి మార్కజీ ఇంతెజామీ కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని బీడీ కాలనీలో జరుగుతున్న షాదీఖానా నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖుతుబోద్దిన్ మాట్లాడుతూ నిర్మాణ పనులపై ఆరా తీసి వచ్చే రెండు మూడు నెలల్లో పనులను పూర్తి చేసే విధంగా సహకరించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. పనులు నాణ్యతతో కూడినవిగా జరపాలని సూచించారు. వచ్చే ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలంలో ఇక్కడ వరద నీరు రాకుండా వరద నీటితో ఎలాంటి ఇబ్బందులు లేకుండా షాధీఖానా నిర్మాణం జరగాలని సూచించారు. పక్కటే వట్టివాగు ప్రవాహిస్తూ ఉండడంతో నీటి కారణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసార్‌రావు సంపూర్ణ సహకారంతో సకాలంలో పనులు పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. షాధీఖానా నిర్మాణం పూర్తయితే ఎంతోమంది పేద ముస్లింలు, మైనార్టీలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్ మాట్లాడుతూ సకాలంలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరి, సభ్యులు, లీగల్ అడ్వైజర్‌లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో చేపట్టే రైతు



మహాధర్నాకు బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు, రైతులు, కిసాన మోర్చ నాయకులు ఆధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతుల ఋణాలకు ఒక లక్ష లోపు మాఫీ చేయాలని, ధరణి పోర్టల్ వైఫల్యాలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని ఇట్టి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు కుడుకుల రఘు, బత్తుల శ్రీనివాస్, కలికోట శ్రీకాంత్, పాల్గొన్నారు.

## గోదాదేవి పంచలోహ విగ్రహం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వర్షకొండ గ్రామలోని పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన చెక్కిళ్ళ లత-గణేష్ దంపతులు గోదాదేవి పంచలోహ విగ్రహాన్ని సోమవారం గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు దొమకొండ చిన్నరాజన్న, సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహ దాత దంపతులను గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల తుకారాం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు జోగ ధనుంజయ్, ప్రేమ్‌కుమార్, నర్స య్య, లక్ష్మణ్, చిన్నమల్లయ్య, అర్చకులు మధుర అన్వేష్ స్వామి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేయడం హర్షణీయం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులు అందజేయాలనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత ్వం తీసుకోవడంపై ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సం.లుగా నివేదికలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే పాఠశాల విద్యా కమిషనర్‌కు అనేక రిప్రజెంట్లు అనేక నివేదికలు వారి ప్రాతినిధ్యం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టు, షూస్, బ్యాగులు అందజేయాలనుకునే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ముందుచూపుతో ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు, సన్నబియ్యం అలాగే తదితర గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు అవసరమయ్య అన్ని విధాల ఆలోచనలు చేసి ప్రభుత్వం అన్ని వసతులతో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి ఏలేటి ఎల్లయ్య, గోవింద్ నాయక్, రాజేష్ నాయక్, తిరుపతి, రమేష్, అజయ్, శంకర్, గణేష్, పాల్గొన్నారు.



## ముస్లిం కమిటి అధ్యక్షుడిని సన్మానించిన జెఎన్.వెంకట్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన ముస్లిం కమ్యూనిటి ఎన్నికల్లో పట్టణాధ్యక్షుడిగా



గెలుపొందిన మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషాను ఆయన నివాసంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాజెఎన్.వెంకట్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ముస్లిం కమ్యూనిటి అభివృద్ధికి సహాకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బొడ్డ నాగేష్, బొడ్డ నరేష్, కొమిరెడ్డి శేషు, గంగారెడ్డిలున్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మండల పడి పూజ

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల దంపతులు

### -పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మండల పడిపూజ కార్యక్రమంను అయ్యప్ప దీక్షపరుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా







ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్యం శంకు, గంట, బ్రహ్మ కలశం, జ్యోతి, వెంకటేశ్వరస్వామి, శివలింగంకు అభిషేకం, పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. కాగా మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, ఎమ్మెల్సీ సుధాకర్‌లు పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా అయ్యప్ప దీక్షాపరుల భక్తి భజనలతో, పాటలతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగిపోయింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సిఐని సన్మానించిన సర్పంచ్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన లక్ష్మినారాయణను ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ సోమవారం సిఐ కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు పవన్ నాయక్, శివలాల్ నాయక్, పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చొప్పదండి ప్రభాతవార్త:**

ప్రతిభ పూర్వవిద్యార్థిని, విద్యార్థులు, బాల్య మిత్రులు ఒకేచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. ఆదివారం ఆర్నకొండ ఉమా మహేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ప్రతిభా విద్యానికేతన్ పూర్వ ( 2003-04) సంవత్సరంలో పదవ తరగతి చదివిన45 మంది విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మే ళనాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంబి ంచారు. అనంతరం పాఠశాల వ్యవ స్థాప కులు ఎంతో మందికి అక్షరజ్ఞానం, విద్యా దానం చేసిన పిట్టల లక్ష్మయ్య స్వర్గస్తులైన కారణంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో బాగంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలు నేమరు వేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలోని గౌరవాన్ని పెంపొంది నప్పుడే విద్యార్థులు తమ ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొ న్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తిలో ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నందుకు గాను ఉపాధ్యాయులు అభి నందనలు తెలిపారు. అనంతరం గురువులను శాలు వాలతో మర్యాదపూర్వకంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. అటెండర్ ప్రభాకర్‌ని కూడా శాలువాతో సత్కరించారు. అనంతరం గురువుల చేతులమీదుగా ప్రతి విద్యార్థికి షీల్డ్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థపకులు పూదరి రాజయ్య, పొన్నాల శంక రయ్య, రాజు, నేవూరి ప్రేమ్‌సాగర్, రాజేశం, ఆనందం, వెంకట్‌రెడ్డి, మల్లేశం, వెంకటేశ్వర్లు, అంజలి, అరుణ, ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.




## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలక వర్గ సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలక వర్గ సమావేశం సంఘ కార్యాలయంలో అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల పంట రుణాలు రెన్యువల్ చేయుటకు కొత్తగా వచ్చే రైతులకు పంట రుణాలు,దీర్ఘకాలిక రుణాలు వాళ్ల అవసరాలను బట్టి ఇచ్చుటకు తీర్మాణించారు. సంఘం ద్వారా వానాకాలంలో కొనుగోలు చేసిన లక్ష పదివేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని చర్చించి ఆమోదించారు. అలాగే రైతులకు ఇచ్చే పంట రుణమే కాకుండా అదనంగా ఎరువుల కొనుగోలుకు ఎకరాకి ఇరువై వేల రూపాయల చొప్పున అప్పు ఇచ్చుటకు తీర్మాణించారు. సంఘంలో అప్పుతీసుకునే ప్రతి రైతుకు సంఘం ద్వారా ఇన్సు రెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని ఈ సౌకర్యాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ముద్దంమహేష్‌గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, గుర్రం సునంద, రెవెల్లి బాలయ్య, నాంపల్లి మల్లయ్య, కల్లెం లక్ష్మారెడ్డి, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ, కోస్నతిరుపతి రెడ్డి, సిఇఓ కల్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి భారీగా విజయోత్సవ ర్యాలీ

**-ర్యాలీలో పాల్గొన జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ**

**-తరలి వచ్చిన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు**



**కోనరావుపేట ప్రభాతవార్త: ప్రభాతవార్త:**

కోనరావుపేట మండల సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైనా బీఆర్ఎస్ అభ్యర్థి దేవరకొండ తిరుపతి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సోమవారం రాత్రి వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో గెలుపొందిన తిరుపతి అక్కడి నుంచి మల్లారం మీదుగా మామిడపల్లి, నిజామాబాద్,కోనరావుపేట గ్రామానికి ర్యాలీగా వచ్చారు. ఈ ర్యాలీ రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ పాల్గొని, మొదటగా భారీ మెజార్టీతో గెలుపొందిన తిరుపతికి పూల మాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా ఈ ర్యాలీలో ఆయా గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, మండల ప్రజలకు తమ పార్టీ ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. అనంతరం సెస్ డైరెక్టర్ తిరుపతి మాట్లాడుతూ ఇంత పెద్ద మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత,ప్యాక్స్ చైర్మన్‌లు బండ నర్సయ్య, సంకినేని రామ్మో హన్‌రావు, సర్పంచ్‌లు ఫొరం కన్వీనర్ గోపు పర్శయ్య, బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, సంతోష్, సతీష్, రమణారెడ్డి, జీవన్‌గౌడ్, శ్రీకాంత్, కాశవేణి మహేష్‌యాదవ్, ఆయా గ్రామాల గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తైక్వాండో చాంపియన్ షిప్ 2022 లో పథకాల పంట

**చొప్పదండి ప్రభాతవార్త:**




ఈనెల 23,24 నతెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆద్వర్యంలో వికారాబాద్ జిల్లాలో తెలంగాణ స్టెట్ ఓపెన్ జూనియర్ అండ్ సినియర్ తైక్వాండో చాంపియన్ షిప్ 2022 ను నిర్వహించారు. ఈ పోటీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన 21 మంది విద్యార్థులు పాల్గోని, మూడు బంగారు పథకాలు, తొమ్మిది రజత పథకాలు, తొమ్మిది కాంస్య పథకాలను సాధించారు. గెలుపొందిన విద్యార్థులను జగిత్యాల జిల్లాతైక్వాండో చైర్మెన్ మంచాల కృష్ణ, అద్యక్షులు కోలా రంగరావు, ప్రధాన కార్యదర్శి గందే సంతోష్, కరీంనగర్‌జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి శ్రీగాద సంతోష్, పెద్దపల్లిజిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి నేవూరి సతీష్, కోచ్‌లు రాజేందర్, సోహెబ్, రమేష్,లహరి, శ్రీజ, నాగమని, అంజలి, కావ్య, అభినందనలు తెలిపారు.

# సేవా పరులు భౌతికంగా దూరమైన జనం గుండెల్లో ఉంటారు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం శ్రమించే నాయకులు భౌతికంగా దూరమైన ప్రజల గుండెల్లో కలకాలం కొలువై ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం మండలంలోని జిడినగర్‌లో జరిగిన సూర రవి 5వ వర్ధంతి సభకు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర రవి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఎనో ్న సేవా కార్యక్రమాల్లో నిలిచిన దాఖాలాలు తన కళ్ల ముందు కదులుతున్నాయని మక్కాన్‌సింగ్ అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సూర రవి అత్యంత దగ్గరి వానిగా ఉండేవాడని, ఆయన భౌతికంగా దూరం కావడం ఈ ప్రాంతంలో తనకు వ్యక్తిగతంగా కుడి భుజాన్ని ఈ ప్రాంత ప్రజలు ఓ ఆత్మీయున్ని కొల్పోయారని మక్కాన్‌సింగ్ అభిప్రాయపడ్డారు. సూర రవి ఎంతో మంది పేదల పెళ్లిళ్లకు సహాయం చేశాడని, అలాగే ప్రతీ గ్రామంలో ఉన్నటు వంటి నిరుపేదలకు ప్రత్యే క్షంగా, పరోక్షంగా చేసిన సేవలు మరులేనివని ఆయన అన్నారు. ఆయన ఇంకా వందేళ్లు అయిన ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటాడ నడంలో ఎలాంటి సందేహం లేదని మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అదే బాటలో జిడి నగర్ సర్పంచ్ సూర సమ్మయ్య ప్రయాణించడం అభినందనీయమని మక్కాన్‌సింగ్ అన్నారు. సూర సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మండల స్థాయిలో కళాకారులకు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెమోంటోల తోపాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర రవి కుటుంబీకులు సూర నర్సయ్య, నర్సమ్మతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్, ఈసాలతక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర రేణుక శ్రీనివాస్, బసంతనగర్‌కు చెందిన పాత రవీందర్, తలారీ శంకర్, సంతపురి కనకయ్య, చిలగాని రాజేశం, తువ్వ సతీష్, వేల్పుల రాజ్‌కుమార్, ఎండి.సాబీర్ పాషా, గండి కోట వెంకటేష్, రడపాక వసంత, ఓర్సు కొమురమ్మ పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై స్పెషల్ డ్రైవ్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు ఆధ్వ ర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై గోదావరిఖని పట్టణం లోని ప్రధాన కూడళ్ల వద్ద సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా, నెంబర్ కనపడకుండా వంచినా, నంబర్లపై స్టిక్కర్స్ వేసిన, ప్లేట్‌పై ఏవైనా అడ్డుగా కట్టినా వాహనాలు సీజ్ చేయడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిఐ రమేష్‌బాబు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పవని అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో ప్రతి నిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీన్ ఆనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు స్వామి, నరేష్, కానిస్టేబుల్స్, సిబ్బంది ఉన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు భూముల ఆక్షేపనలపై నేడు విచారణ

**మల్యాల, ప్రభాత వార్త:**

జగిత్యాల - వరంగల్ ఎన్‌హెచ్ 563 మార్గం ఏర్పాటుపై భూ సేకరణలో పలువురి వినతులు ఆక్షేపణలపై మల్యాలలో మంగళవారం విచారణ జరుగుతుందని మల్యాల తహశీల్దార్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. మండలం పరిధీలోని నూకపల్లి, పోతారం, ముత్యంపేట, రాజారం గ్రామాలలో వివాద రహిత భూముల సేకరణకు నిర్ణయించడం జరిగినందున, సంబంధిత వ్యక్తులు ఎవరైనా విచారణ అధికారి ముందుకు హజరై తమ వినతులు సమర్పించుకోవాల్సిందిగా తహశీల్దార్ కోరారు. భూములు, ఆస్తులకు సంబంధించి ఒరిజినల్ జిరాక్స్ ప్రతులతో భూసేకరణ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ముందు మంగళవారం ఉదయం 11 గంటలకు మల్యాల రైతు వేదిక వద్ద జరుగు విచారణకు హజరు కావలసిందిగా తహశీల్ధార్ కోరారు.

# కాంగ్రెస్ ఆలోచనలే దేశానికి అన్నం పెడుతుంది : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2వేల 5వందల పెన్షన్

రాయికల్, ప్రభాతవార్త



దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేసిన ఆలోచనలే దేశానికి అన్నం పెడుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకం గ్రామీణ నిరుపేద బలహీన వ్యవసాయ కూలీలకు ఉపాధి చూపిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2వేల 5వందల పెన్షన్ ఇస్తామన్నారు. రైతుబంధు ఇవ్వడంతో పాటూ ఉమ్మడి రాష్ట్రంలోని పథకాలను పున ప్రారంభిస్తామన్నారు. నిరుద్యోగులకు రూ. 3వేల భృతి ఇస్తామని మేనిఫెస్టోలో పెడితే మంత్రి కేటీఆర్ కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారని, అనంతరం కాంగ్రెస్ ఆలోచనలకు అనుగుణంగా 2016ఇవ్వాల్సిన పరిస్థితిని కాంగ్రెస్ కల్పించిందన్నారు. నాలుగేళ్లుగా రైతు రుణమాఫీ చేపట్టకపోవంతో ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీ పథకం వడ్డీలకే సరిపోతుందని, ఇది రైతు రుణమాఫీ కాదని, వడ్డీ రుణమాఫీ పథకం అన్నారు. అనంతరం మండలంలోని రామాజీపేట్‌కు చెందిన పాత్రికేయులు బొమ్మకంటి నాగరాజు నానమ్మ లక్ష్మీబాయి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల్లోకి తీసుకోవాలి

పెద్దపల్లి,ప్రభాతవార్త :

ఆకారణంగా విధుల నుండి తొలగించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, దళిత బహుజన వెల్ఫేర్ అసోసియేషన్



రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో కార్మికశాఖలో కంప్యూటర్ డాటా ఆపరేటురుగా పనిచేస్తూ తొలగించబడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మోదుంపల్లి లవన్‌కుమార్‌తో కలిసి విలేకరలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ, తమవారిని విధుల్లోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో లవణ్ కుమారును ఎనిమిది నెలల నుంచి అదే శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారి వేధింపులకు గురిచేసినట్లు ఆరోపించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో అధికారులు కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. అధికారి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కల్వల మల్లేషం, ముప్పిడి శ్రీనివాస్, కాదాసి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌బౌన్స్ కేసులో ప్రభుత్వ ఉద్యోగికి 6 నెలలు జైలు శిక్ష

జగిత్యాల,ప్రభాతవార్త :

చెక్‌బౌన్స్ కేసులో ప్రభుత్వ ఉద్యోగికి 6 నెలలు జైలు శిక్ష 500 రూపాయల జరిమాన విధిస్తూ సోమవారం జగిత్యాల జడ్జ్ టి.జితేంధర్ తీర్పు చెప్పారు. జగిత్యాల పట్టణానికి చెందిన దమ్ము స్వామి వెటర్నరీ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అనవసర నిమిత్తం తన మిత్రుడైన కొయ్య అశోక్ వద్ద 2014 లో రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇంటి డబ్బులు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత వడ్డీ అసలు ఇస్తానని రూ.4 లక్షలు ఇస్తానని ఎస్బీహెచ్ బ్యాంకు చెక్కు రాసీ కొయ్య అశోక్ ఇచ్చాడు. అశోక్‌కు ఆ చెక్కును తన అకౌంటు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో వేయగా అప్పటికే దమ్ము స్వామి అకౌంటు ఎస్బీహెచ్ బ్యాంకులో క్లోజ్ అయిందని బ్యాంక్ అధికారులు తెలిపారు. దీంతో 2016 సంవత్సరంలో చెక్‌బౌన్సు కేసు వేయగా ఇరువైపుల సాక్షులు విచారించిన న్యాయమూర్తి జితేంధర్ సోమవారం రోజున దమ్ముస్వామి రూ.6 లక్షలు డబ్బులు చెల్లించాలని, 6 నెలల జైలు శిక్ష 500 రూపాయలు ఫైన్ కట్టాలని తీర్పునిచ్చారు.

# నూతన గ్రంథాలయం ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల మండలంలో నూతనంగా ఏర్పడిన బీమారం మండలంలోని కాచారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు యువతకు ఎంతో ఉపయోగపడుతాయని, ఎన్నో పోటీ పరీక్షలకు గ్రంథాలయాల్లో స్టడి మెటిరీయల్స్ అందుబాటులో ఉంటాని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సురేష్, ఉప సర్పంచ్ ఎన్నమనేని సాయికృష్ణరావు, ఎంపీటీసీ మ్యాదరి లక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి అబ్దుల వాజిద్, వార్డు సభ్యులు ముత్యాల రాజు, శేఖర్, మల్లేశం, ఆనందం, రాజన్న, ఏపీయం రాజన్న, సీసీ శ్రీనివాస్, ఆశావర్కరు , అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వివేకు ఆధ్వర్యంలో చేరికలు

పెద్దపల్లి,ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు సోమవారం బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్, గొట్టేముక్కలు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నుండి సుమారు 200 మంది హైదరాబాద్‌కు బయలుదేరి వివేక్ నివాసంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నట్లు సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువత భారతీయ జనతా పార్టీలో పనిచేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని సురేష్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే ఎలక్షన్లలో భారతీయ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు సయ్యద్ సజ్జాద్, వునుకొండ శ్రీధర్‌పటేల్, వునుకొండ భూమయ్య, బాలసాని సతీష్, అడ్డగుంట శ్రీనివాస్, వునుకొండ తిరుపతి, కల్వల శ్రీనివాస్, ఐద తిరుపతి, తూముల రాజేష్, బండి రాజేష్, పడాల శ్రీధర్, మేకల సతీష్, మాటూరి రవి, ప్రవీణ్, పాల్గొన్నారు.

# జ్యోతిష పరిజ్ఞానంలో విజయసారథికి డాక్టరేట్

రామగిరి, డిసెంబర్26, ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీకాలనీకి చెందిన సముద్రాల విజయసారథికి జ్యోతిష పరిజ్ఞానంలో ప్రతిభకు, సంఘసేవలో ఆయన కృషికి డాక్టరేట్ అవార్డు ఆదివారం రాత్రి లభించింది. వివరాల్లోకి వేళ్ళేతే విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారు ఆదివారం కరీనంగర్ నిర్వహించిన వైదిక జ్యోతిష సమ్మేళనంలో రామగిరి మండలంలోని సెటనరీకాలనీకి చెందిన తెలంగాణ బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయసారథికి జ్యోతిష పరిజ్ఞానంలో ఆయనకు ఉన్న ప్రతిభకు, అదే విధంగా ఆయన బ్రహ్మణ సేవా సంఘంలో చేస్తున్న సేవలను గుర్తించి విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ అధ్యక్షులు దాగం విశ్వనాథ్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. అదే విధంగా ప్రమాణపత్రంను అందించారు. అనంతరం శాలువాతో సన్మానం పొందారు. ఈకార్యక్రమంలో జ్యోతిష పడింతులు పుచ్చా శ్రీనివాస్‌రావు, లక్కావఝ్జుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి, పాలపర్తి శ్రీకాంత్ శర్మ, తదితరులున్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయంవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గోపాల్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ నాయకలు సురభి నవీన్‌కుమార్‌లు మాట్లాడుతూ మంగళవారం తలపెట్టిన కలెక్టరేట్‌ముట్టడి, మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, రంజిత్, వేణు, రమేష్, అశోక్, నాగేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్మానంలోనూ సామాజిక సేవ

రాయికల్, ప్రభాతవార్త



రాయికల్ మండల మాజీ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పడాల తిరుపతి, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, మాజీ ఎంపీటీసీలు ఉడుత రవీందర్‌లు బీజేపీలో చేరగా, వారిని కుమ్మరిపల్లి బీజేపీ ఆధ్వర్యంలో సామాజిక దృక్పథంతో స్కూల్ బుక్స్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అన్నవేని వేణు, ఎంపీటీసీ ఆకుల అకుల్ మహేష్, రాజనాల మధు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఉడుత రాంసురేష్, నాయకులు పంచతి శేఖర్, పంచతి రాజేందర్, కుమ్మరి మహేష్, పాలిక శేఖర్, పంచతి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో కార్మిక సంఘం పోస్టర్ ఆవిష్కరణ

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడోవ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో జరుగుతున్న మూడోవ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలకు మండలం నుంచి అత్యధికంగా ప్రజలకు, అభిమానులు, కార్యకర్తలు, మేధావులు తరలి రావాలన్నారు. కార్మికలోకం సంఘటితం కావాలని, తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. అందుకోసం ఏర్పాటు చేసిన మహా సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిలాన అధ్యక్షుడు చిలుక బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మేదరి మోహన్, నాయకులు పుజం రాజయ్య, భవాని, నర్సయ్య, నర్సవ్వ, పూజ, కోటేశ్వర్, లింగయ్య, గంగరాజు, చందు, గోగు నారాయణరెడ్డి, ముత్తవ్వలు పాల్గొన్నారు.

# బిజెపి హటావో... సింగరేణి బచావో

- బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ ఆపివేసి బేషరతుగా సింగరేణి సంస్థకే అప్పగించాలి
- దీక్షకు మద్ధతు తెలిపిన పలు సంఘాలు - కోరుకంటి చందర్ పోరు దీక్ష సక్సెస్





**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తూ వేలాది మంది కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న భాజాపాను ఈ ప్రాంతం నుంచి తరిమి వేస్తేనే సింగరేణి సంస్థ కార్మికులు సురక్షితంగా ఉంటారని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. సుదీర్ఘ చరిత్ర కలిగి ఏఏటికాఏడు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి వేలాది కోట్ల రూపాయలు లాభాలు అర్జించి సంస్థ ఉత్పత్తి గణనీయంగాపెంచుతూ దేశంలోనే అతి ముఖ్యమైన పరిశ్రమగా ఎదిగిందని అంటున్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ప్రైవేటీకరణకు పాల్పడుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. బిజెపి హయాంలోనే దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. సింగరేణిలో బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని చెప్పడం సిగ్గు చేటని, బిజెపి హయాంలో ఒక సింగరేణి కాదు ఎల్ఐసి, రైల్వే, ఎయిర్ ఇండియా, కోల్ ఇండియా, బ్యాంకింగ్ ఇలా లాభాల్లో ఉన్న సంస్థలను అమ్ముతున్న ప్రభుత్వం బిజెపి అని పలువురు అభిప్రాయపడ్డారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి జోలికి వస్తే ఊరుకోబోమని, తెలంగాణకు ఆయువు పట్టు అయిన సింగరేణి ఉసురు తీసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని అన్నారు. సింగరేణి సంస్థకు చెందిన కెకె, పెనగడప, శ్రావణపల్లి, సత్తుపల్లి బ్లాక్‌ల వేలం వెంటనే నిలిపివేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే చందర్ సింగరేణి పోరు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రధాన చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. రామగుండం ఎమ్మెల్యే చేపట్టిన సింగరేణి పోరు దీక్షకు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరై ఎమ్మెల్యేకు పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక, సామాజిక జీవ నాడి సింగరేణి సంస్థ అని, అద్భుతమైన అభివృద్ధి ప్రస్థానాన్ని సాగిస్తున్న సింగరేణి సంస్థ లాభాల్లో నడుస్తుందని, సింగరేణి సంస్థ నష్టాలు చూపించి ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గ నిర్దేశంలో సింగరేణి సంస్థ గొప్పగా లాభాలు సాధించిందని అన్నారు. తక్కువ కాలంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకునేందుకు మోడీ సర్కారు కుట్ర చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో తమకు పోటీగా వస్తారని భావించిన మోడీ సర్కారు కెసిఆర్‌ను అడ్డుకునే ప్రక్రియలో భాగంగా సింగరేణి సంస్థకు చెందిన నాలుగు బ్లాక్‌లను వేలం వేసి కార్పొరేట్ సంస్థకు అప్పగించేందుకు చూస్తుందని అన్నారు. దేశ ప్రధాని మోడీ గోదావరిఖని ఎన్టీపీసి బహిరంగ సభలో సింగరణి సంస్థను ప్రైవేట్ పరం చేయమని కల్లబొల్లి మాటలు చెప్పి సింగరేణి సంస్థ నాలుగు బ్లాక్‌లు వేలానికి పెట్టడం ఆయన మోసపూరిత మాటలకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో 14 ఏళ్ల పాటు అలుపెరగని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని సాగించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆనాడు ఉద్యమాన్ని ఉవ్వెత్తున సాగించామని, అదే తరహాలో సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు ఈ ప్రాంతం నుంచే మరో పోరాటానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సింగరేణి సంస్థ బొగ్గు బ్లాకులను రాష్ట్రానికి కేటాయించాలని పలుమార్లు లేఖ రాసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేని సంస్థను నిర్వీర్యం చేసేందుకు బొగ్గు బ్లాకుల వేలం వేస్తుందని అన్నారు. ఈ బొగ్గు బ్లాక్‌లను వేలం వేయవద్దని, రాష్ట్ర ప్రభుత్వానికే కేటాయించాలని సిఎం కెసిఆర్ కేంద్రానికి పలు మార్లు లేఖలు రాసిన కేంద్రం పెడచెవిన పెట్టిందని, రాజస్థాన్‌లో లిగ్నైట్ గనులు, ఛత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్‌లో ఉన్న గనులను ఆయా ప్రభుత్వాలకే కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న బొగ్గు గనులకు మాత్రం టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తోందని అన్నారు. మోడీ మోసపూరిత మాటలు ప్రజలు ఎవ్వరూ నమ్మరని, రాబోయే రోజుల్లో ప్రజలు మోడీ సర్కారుకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, పలువురు మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొనగా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జెవి రాజు, నారాయణదాసు మారుతి, పర్లపల్లి రవి, దీటి బాలరాజు తదితరులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొన్నారు.



## హోరాహోరీగా సాగిన సెస్ డైరెక్టర్ ఓట్ల లెక్కింపు

- రెండు ఓట్లతో టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాసరావు విజయం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి సెస్ డైరెక్టర్ స్థానానికి ఈ నెల 24వ తేదీన పోలింగ్ జరుగగా ఓట్ల లెక్కింపును వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం లెక్కించారు. మండలంలో మొత్తం 6353 ఓట్లకు 5338 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీఆర్ఎస్ అభ్యర్థి పొన్నాల శ్రీనివాసరావుకు 2158 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అల్లాడి రమేష్‌కు 2156 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. దీంతో రెండు ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాసరావు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్యకు 806, బిఎస్పి అభ్యర్థి చిరంజీవికి 126 ఓట్లు వచ్చాయి. ఇందులో 92 ఓట్లు చెల్లని ఓట్లుగా గుర్తించారు. చందుర్తి ఓట్ల లెక్కింపు సాయంత్రం 5 గంటలలోపే పూర్తి కాగా రాత్రి 9 గంటలకు ఫలితాలు ప్రకటించారు. మొదట బిజెపి అభ్యర్థి రమేష్ విజయం సాధించినట్లు పోలింగ్ ఏజెంట్లు తెలిపారు. మళ్లీ అధికార పార్టీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీనివాసరావు గెలుపుతో చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.



## సందుపట్ల అంజిరెడ్డి సంచలన విజయం

- ఓటర్లకు కార్యకర్తలకు ఋణపడి ఉంటా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో జరిగిన సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లు తలపడిన తీరుతో ఎవరు గెలుస్తారు ఎవరు ఓడతారు అనే విషయంపై ఎక్సిట్ పోల్స్ కూడా ఒక స్పష్టమైన అంచనాకు రాలేకపోయాయి. ఎవరు గెలిచినా అతి తక్కువ మెజారిటీతో బయటపడతారనే ప్రజలు చర్చించుకున్నారు. కానీ అందరి అంచనాలను పటా పంచలు చేస్తూ పద్దెనిమిది వందల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్‌గా సందుపట్ల అంజిరెడ్డి గెలిచి సంచలనాన్ని సృష్టించారు. ఈ విజయంపై స్పందించిన అంజిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బలపరిచినందుకు మంత్రి కేటిఆర్‌కు స్థానిక నాయకులకు నా గెలుపు కోసం కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు పార్టీ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఓటర్లకు ఋణపడి ఉంటానన్నారు. స్థానికంగా విద్యుత్ వినియోగదారులకు, రైతులకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు.



## గీతం డీమ్డ్ టుబి యూనివర్సిటీలో అనిల్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గీతం టీమ్డ్ టుబి యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు వేర్వేరు మూలాల నుండి కంపోస్టు లోని భారీ లోహాలపై ఎలక్ట్రోకైనెటిక్ చికిత్స సామర్ధ్యాన్ని అంచనా వేయడానికి ఒక ప్రయోగాత్మక అధ్యయనం నిర్వహించగా ఇందులో కేంద్రీకృత విండో కంపోస్టు,యాక్సిలరేటెడ్ వెసెల్ కంపోస్ట్‌లో హెవీ మెటల్స్‌పై ఎలక్ట్రోకైనెటిక్ ట్రీట్మెంట్ పొటెన్సియల్‌పై మూల్యాంకనం అనే అంశంపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అల్లుడు కుర్మాన అనిల్‌కు గీతం డీమ్డ్ టుబి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.

## కోనరావుపేట సెస్ డైరెక్టర్‌గా తిరుపతి ఎన్నిక

- 899 మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం
- రెండో స్థానంలో బీజేపీ - మూడో స్థానంలో కాంగ్రెస్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం సెస్ డైరెక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన దేవరకొండ తిరుపతి గెలుపొందారు. ఈ నెల 24న జరిగిన సెస్ ఎన్నికల్లో భాగంగా సోమవారం వేములవాడ జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపులో 899 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మండలంలోని 28 గ్రామాల్లో 6890 ఓటర్లు ఉండగా, అందులో 6030 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో బీఆర్ఎస్ అభ్యర్థి దేవరకొండ తిరుపతికి 2543 ఓట్లు, నాగారం గ్రామానికి చెందిన బీజేపీ అభ్యర్థి గోపాడి సురేందర్‌రావుకు 1644 ఓట్లు, నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డికు 1498 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి వెంకట్రావుపేటకు చెందిన పల్లం సత్తయ్యకు 111 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి నిమ్మపల్లికి గ్రామానికి చెందిన బండ సత్తయ్యకు 61 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ధర్మారం గ్రామానికి చెందిన గున్నాల లక్ష్మన్‌కు 58 ఓట్లు, మరో స్వతంత్ర అభ్యర్థి మరిమడ్లకు గ్రామానికి చెందని జింక శ్రీనివాస్‌కు 16 ఓట్లు రాగా, చెల్లనవి 87 ఓట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు. దేవరకొండ తిరుపతికి ఈ విజయం రెండో సారి వరించింది. గతంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి, స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, రెండో సారి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకం పెట్టుకొని భారీ మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు ఎప్పటి రుణపడి ఉంటానని అన్నారు. అదేవిధంగా వారికి అందుబాటులో ఉంటూ మెరుగైనా సేవలందిస్తానని తిరుపతి అన్నారు.

## సెస్ పరిరక్షణకు పాటుపడతాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :** సెస్ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ తరపున పాటుపడతామని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సెస్‌లో అవినీతి అక్రమాలు జరిగితే రైతులు సెస్ వినియోగదారుల పక్షాన నిలబడతామన్నారు. గత సెస్ పాలకమండలిలో జరిగిన అవినీతి అక్రమాలను ఈ అధికార పార్టీ నేతలు వెలికి తీస్తామన్నారు. వెంటనే అవినీతి అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెస్ ఎన్నికల ముందే రైతుబంధు ఖాతాలో వేయడం, పలు ప్రారంభోత్సవాలు భూమిపూజ చేయడం, మద్యాన్ని విచ్చలవిడిగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో రెండు అధికార పార్టీలు కూడా అధికార దుర్వినియోగంతో పాటు ధనాన్ని విచ్చలవిడిగా పంపకం చేయడంలో పరాకాష్టకి చేరిందన్నారు. పలు బ్యాలెట్ బాక్సులకు సీల్ లేకపోవడం వల్ల ఈ ఎన్నికల్లో పలు అనుమానాలకు తావిస్తున్నాయని అన్నారు.

## సువర్ణ దుర్గ సంకల్ప విన్నర్ టాలెంట్ టెస్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో సువర్ణ దుర్గ సంకల్ప విన్నర్ టాలెంట్ టెస్ట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సువర్ణ సంకల్ప ఫౌండర్ రామ్ గోపాల్,నలంద కళాశాల కరస్పాండెంట్ నరేష్, కౌన్సిలర్ శివకేసరి బాబు,భోగ ప్రవీణ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు యంఎ అరిఫ్, నాయకులు రిజ్వాన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలుగుదేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు చేరిక



చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు టిడిపి బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అదువ నర్సింగరావు ఆధ్వర్యంలో వారంతా పార్టీ కండువలు కప్పుకొని చేరిపోయారు. చేరిన వారిలో మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సొసైటి డైరెక్టర్ తెలంగాణ ఉద్యమకారుడు మల్లాడి వీరారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. జానిమియా, కుక్కల సాంబయ్య, చెన్నారావుపేట బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు అల్లాడి వెంకటనారాయణ, మునుకుంట్ల సారయ్య, అన్నస్వామి, జాటోతు రవి, బిక్షపతి, బానోతు సదర్‌లాల్, శరీఫ్, విజేందర్, సాంబయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజమైన అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమైందన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి గత వైభవం తీసుకొచ్చేలా పాటుపడుతా మన్నారు. త్వరలోనే గ్రామస్థాయి, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు.

# అర్హులైన పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

**-నియోజకవర్గంలో కేవలం 3వేల మందే అర్హులు ఉన్నారా..? -నిరుపేదలకిచ్చిన హామీని తుంగలో తొకనఇకన సిఎం కేసిఆర్..**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**



గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త
అర్హులైన పేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్య నారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఇళ్లలేని పేద, నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్‌బెడ్ రూం ఇండ్ల ను నిర్మించి ఇవ్వాలని డిమా ండ్ చేస్తూ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎంపిపి కావటి రజిత-రవి, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు యండి చోటేమియా, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు వెంపటి భువనసుందర్, మాజీ జెడ్పీటీసి ముత్యాల రాజ య్య, మాజీ ఎంపిపి రామేశ్వర్ రావు, జిల్లా రైతు విభాగం అధ్య క్షులు సుంకరి సుధాకర్ రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ జోడు ప్రదీప్, కాంగ్రెస్ గణపురం అధ్యక్షుడు, మాజీ ప్రెసిడెంట్ దూడపాక దుర్గ య్యతో పాటు సీనియర్ నాయ కులు, గ్రామ కమిటీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టీసీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త
పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం 98 సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అని పంజాల రమేష్ రాష్ట్ర సమితి సభ్యులు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ వార్షికోత్స వాల సందర్భంగా నర్సంపేటలో సిపిఐ కాలనీలో జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి అలాగే అంబేద్కర్ సెంటర్ పార్టీ కార్యాలయం ముందు జెండాలు ఎగురవేశారు.పంజాల రమేష్ మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా భారతదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం దున్నే వాడికి భూమి కావాలని నినాదంతోటి లక్షల ఎకరాల భూమిని పంచిన భారత కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి యువజన కార్మిక కర్షక మేధావి సంపన్న వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ దేశంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ సంస్థలకు అమ్ముతూ ఈ దేశాన్ని దివాలా తీసే ఆర్థిక విధానాలను రూపొందిస్తూ బిజెపి అనిల్ అంబానీ ముఖేష్ అంబానీ టాటా కంపెనీలకు ఈ దేశ సంపదను దోచిపెట్టినటువంటి విధానాలను విడనాడేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని ఆయన అన్నారు.

# బీసీ సేనా ప్రెసిడెంట్‌గా వడ్డె వెంకటేష్



ఖానాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త
బీసీ సేనా గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడ ంట్‌గా వడ్డె వెంకటేష్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు బీసీ సేనా నేష నల్ ప్రెసిడెంట్ బర్క కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా వడ్డె వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్ప చెప్పడం ప్రజాప్రతినిధులకు సంతోష ంగా ఉందని అన్నారు. బీసీ క్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఖానాపురం మండల వాసికి ఇంత గొప్ప అవకాశం రావడం పట్ల పలువురు వెంకటేష్‌ను అభినందించారు.

# ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య



మల్హర్‌రావు, డిసెంబర్ 26, ప్రభాతవార్త
ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలకేంద్రమైన తాడిచ్ల గ్రామంలో సోమవారం చోటుచేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..తివ్వని ప్రవీణ(35) అనే యువకుడు ఉదయం పని ఉందని బయటకు వెళ్లి గ్రామంలోని మానేరు సమీపంలో ఉన్న భయన్న గుట్ట వద్ద ఉన్న ఒచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు గమనించి కుటుంబ సభ్యులకు, కొయ్యూర్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.కుటుంబ కలహాలతో మధ్యానికి బానిసై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# మంగళవారం రోజున మహా మండల పడిపూజ



ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రోజున మహా మండల పడిపూజ మహోత్సవాన్ని నిర్వ హించనున్నట్లు శాంతి స్వరూపులు రాజు గురు స్వామి తెలిపారు. అందులో భాగంగా సోమవారం రోజున పట్టణ కేంద్రంలో ప్రధాన వీధుల గుండా స్వామి వారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఉదయం మహాగణపతి హోమం, ప్రభాతపూజ, అష్టాభిషేకం, మధ్యాహ్న పూజ, కలశాభిశేకం, కుంకుమార్చన, అలంకారపూజ, దీపారాధన, మహా మండల పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం కావున పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని రాజు గురుస్వామి భక్తులను కోరారు.

# ఓ.బీ.సీ జనగణను చేపట్టాలి

**-బీసీ సంక్షేమ సంఘము డివిజన్ అధ్యక్షులు సొల్తి సారయ్య గౌడ్**



నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త
ఓ.బీ.సీ జనగణను చేపట్టాలని నర్సంపేట బీసీ సంక్షేమ సంఘము డివిజన్ అధ్యక్షులు సొల్తి సారయ్య గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఓ.బీ.సీ జన గణన చేపట్టాలని నర్సంపేట పట్టణంలో నీలరపు నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సొల్తి సారయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో 141 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఓ.బీ.సీ జనాభా లెక్క తెలవక ఓ.బీ.సీ జనాభా ప్రజలు స్వతంత్రం వచ్చినప్పటినుండి ఒకే ఒక్కసారి ఓ.బీ.సీ.జనాభా లెక్కలు చేశారు.ఓ.బీ.సీ ప్రజలు దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలతో అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటుంది.వెంటనే ప్రభుత్వం జనగణను చేపట్టాలని సారయ్యగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో సంఘారతి మల్లేశం, బొచ్చు రాజు, ఉడుత రవి. కంచె కుమారస్వామి, ప్రసాద్, సర్వేషం, సాంబయ్య, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురు చేరిక



పలిమెల, డిసెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని పంకెన గ్రామానికి చెందిన యండి దస్తగిరి, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నెక్కొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని అలంకానిపేట ఇటీవల కాలంలో మహమ్మద్ రపియా ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందారు సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి నిరుపేద కుటుంబకులైన రపియా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం కొంత నగదును ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న గ్రామ సర్పంచ్ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య వార్డు మెంబర్లు చీకటి యాకలక్ష్మి ఉపేందర్, పసునూటి వెంకన్న, మాదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు మహాధర్నా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు మంగళవారం రోజు బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రశాఖ పిలుపు మేరకు మంగళవారం కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహి స్తున్నామన్నారు. రైతు రుణమాఫీ, ఉపాధిహామీ పథకం నిధుల దారిమళ్లింపు, ఫసల్ భీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయన ందుకు, ధరణి పోర్టల్ సమీక్షించి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల డిమాండ్లను అమలు చేయకపోవడంకు నిరసనగా మహాధర్నా కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. కావున రైతులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి గాదె విలాస్, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్‌తో చేపలవేటకు వెళ్తే కఠిన చర్యలు తప్పవు : డీఎస్పీ జీవన్‌రెడ్డి

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :

కరెంటు తీగలతో చేపల వేటకు వెళ్తే కఠినచర్యలు తప్పవని నిర్మల్ జిల్లా డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ వివరాలను వెల్లడించారు. గత శనివారం రోజు కరెంటుతో చేపలు పట్టే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరఇఆంచి బొమ్మరిని సురేష్ అనే వ్యక్తి మరణించినట్లు డిఎస్పీ తెలిపారు. ఇట్టి సంఘటన పూర్తిగా నిర్లక్ష్యం వలన జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాల్వ సతీష్, బొమ్మరేణి సాగర్, పిట్టల కాళీదాస్ అనే వ్యక్తులను మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. కరెంటుతో చేపల వెటకు వెళ్లి ఇదే సంవత్సరంలో ముగ్గురు మృతి చెందారని, కరెంటుతో చేపల వేటకు వెళ్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సోన్ సీఐ రాంనర్సింహారెడ్డి, లక్ష్మణచాంద ఎస్సై రాహుల్ గైక్వాడ్, పోలీసు సిబ్బంది సునీల్, అశోక్, సాయికుమార్, కిరణ్, రజిత, తదితరులు పాల్గొన్నారు.



# భైంసాలోని పురాణ బజార్‌లో ఓ ఇళ్ల దగ్ధం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని పురాణా బజార్‌లో గల ఓ ఇళ్లు సోమవారం రోజు ప్రమాదవశాత్తు అగ్నికి దగ్ధమైందని స్థానికులు తెలిపారు.



కాలనీకి చెందిన శ్యాంసుందర్ భార్య శకుంతల అనే మహిళ ఇంట్లో చీరలకు పీకో పాల్స్, భారీ డిజైన్‌లతో సారీస్ లాంటివి అమ్ముకుంటు ఉన్నారని, సోమవారం ఉదయం 10 గంటలకు ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని మంటలు చెలరేగాయని, దీంతో ఇళ్లు మొత్తం కాలిపోయి బూడిదైందని స్థానికులు తెలిపారు. సంక్రాంతి పండుగ నిమిత్తం బిజినెస్ బాగా సాగాలని ఈ మధ్యనే వారు లక్షల రూపాయల విలువచేసే సారీస్‌ను ఇంట్లోకి తెచ్చుకున్నారని, తీరా బిజినెస్ కాకముందే ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోవడంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు.



# బాధిత కుటుంబానికి బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్ పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ముధోల్ నియోజకవర్గం కుభీర్ మండలం అంతర్ని గ్రామానికి చెందిన



రైతోల్ల సుభాష్ ఇటీవలే మృతిచెందడం జరిగింది. వారి కుటుంబానికి ముధోల్ నియోజకవర్గ బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని అన్నారు. వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై పాటు పడుతామని హామీనివ్వడం జరిగింది. వారితో పాటు మాజీ ఎంపిపి సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కౌన్సిలర్ అల్లెం దిలీప్, తదితరులు కలిసి పరామర్శించారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ పరిధిలో గల రోడ్డుపక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. మృతుడి వయసు దాదాపు 40 సంవత్సరాలు ఉంటుందని, మృతుడు గులాభి రంగు చొక్కా, తెల్లని ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి ఫోన్‌నంబర్ 9440795019 కు సమాచారం అందించాలని తెలిపారు.



# ఆదిలాబాద్ వార్త

# ఘనంగా జన్మదిన వేడుకలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక సహకార కమిటీ చైర్మన్ మారుతి డొంగ్రే



జన్మదిన వేడుకలను తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పలువురి నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఇరువురికి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలను పురస్కరించుకొని హర్కపూర్‌తండా, ఉప సర్పంచ్, రాధిక రాథోడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్, కార్యకర్తలు, రాథోడ్ సంతోష్, కేరేప్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోబాను దర్శించుకున్న న్యాయమూర్తులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని కేస్లాపూర్ నాగోబాల ఆలయంలో జిల్లా అదనపు న్యాయమూర్తి డి మాధవి, ఎస్సీ, ఎస్టీ జిల్లా అదనపు రెండవ న్యాయమూర్తి సతీష్ కుమార్‌లు ప్రత్యేక పూజలు చేసిన నాగోబాను దర్శించుకున్నారు. జిల్లా అదనపు న్యాయమూర్తి డి. మాధవి, ఎస్సీ, ఎస్టీ జిల్లా అదనపు



రెండవ న్యాయమూర్తి సతీష్‌కుమార్ నాగోబా ఆలయాన్ని సందర్శించారు. మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానించారు. నాగోబా జాతర ఉత్సవాలతో పాటు ఆలయ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి సుశీల్, మెస్రం వంశీయుల మెస్రం వెంకటావ్ పటేల్, బాజీరావ్‌పటేల్, కోసు కటోడ, నాగ్నత్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా వసతి గృహంలో నాణ్యమైన భోజనం అందించాలి

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూరిభా బాలికల విద్యాలయంలో పురుగుల అన్నం పెడతున్నారన్న వార్త తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యర్శి బలరాం జాదవ్ ఆ పాఠశాలను సందర్శించారు. విద్యార్థినిలు బలరాంతో రోజు పడే బాధలను పంచుకున్నారు. పురుగుల అన్నం, తలుపులు లేని కిటికీలు పడుకోవడానిఇ ఇబ్బందిగా ఉందని మొర పెట్టుకున్నారు. రోజు తినే అన్నం,కూరలు బాగా లేక పోవడం వల్ల సరిగా భోజనం చేయలేక అస్వస్థతకు గురయ్యాయని విద్యార్థులందరూ బలరాం జాదవ్‌కి దృష్టికి తీసుకురావడంతో బలరాం పేద విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాల పరిస్థితులను అర్థం చేసుకొని అధికారులు వెంటనే విద్యార్థినులు సమస్యలను తీర్చాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.



# చూడతరమా అర్జున్ లొద్ది సొరంగం

**తిర్యాని,ప్రభాతవార్త;**

గిరిజనుల కట్టుబొట్టు జీవన విధానంలాగే వారి ఆచార వ్యవహారాలు ఆరాధన తీరు కూడా ప్రత్యేకత ఉంటుంది.తిర్యాని మండలంలోని రోంపల్లి సమీపంలో గల దట్టమైన అటవీ ప్రాంతంలో ఒక గుట్టపై ఉన్న సొరంగం పలువురుని ఎంతగానో ఆకట్టుకుంటుంది.ఈ సొంరంగాన్ని ఇక్కడి ప్రజలు అర్జుని దేవాలయంగా భావిస్తారు.అంతేగాక ఈ సొంరంగానికి సమీపంలో ఉన్న గ్రామానికి అర్జున్‌లొద్ది అని నామకరణం చేశారు.మండలంలోని గిరిజనులే కాకుండా గిరిజనేతరులు కూడా ఈ సొరంగం వద్దకు వచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు.పాండవుల అరణ్యవాసం సమయంలో పంచపాండవులు ఈ అటవీప్రాంతంలో సంచరించారని ఆసమయంలో పాండవులలో ఒకడైన భీముడు ఒక గిరిజన స్త్రీని వివాహం చేసుకుని ఈ ప్రాంతాన్ని పరిపాలించాడాని ఇక్కడి గిరిజనులు విశ్వసిస్తారు.కాగా ఈ సొరంగంలోకి వెళ్ళాలంటే అక్కడి స్థానిక పూజారిని తీసుకుని లైట్ల సహాయంతో వెళాల్సి ఉంటుంది.సొరంగం లోపలికి కొంతదూరం వెళ్ళాకా ఊపిరి ఆడక భయపడిపోయి వెనక్కు రావల్సిందే.ఈ సొరంగం ఎంతదూరం ఎక్కడి వరకు ఉన్నది ఇప్పటి వరకు ఖచ్చితంగా ఎవరికి తెలియదు.ఈ సొరంగం లోపలిభాగానికి వజ్రపు మెరుగు ఉంటుందని,ఒక స్థంభం అయితే దేదిప్యమానంగా మెరుస్తూ ఉంటుందని చాలా మంది చెబుతూ ఉంటారు.అలాగే ఈ సొరంగంలో ఎన్నో దారులు ఉన్నాయి.ఇందులో ఏదారి ఎటు వెళ్తుందో ఎవరికి తెలియదు.అలాగే ఈసొరంగం లోపల ఆవు పొదుగు లాంటి ప్రదేశం కనిపిస్తుంది.దానిక్రింద చేయిపెడితే అదృష్టవంతుల చేతిలో క్షీరదారలు కురుస్తాయని ప్రతీతి.ఈ సొరంగం ముందర స్నానాల కొలను ఉంటుంది.ముఖ్యంగా ఇక్కడి ప్రజలు తమ పంట చేన్లలో విత్తనాలు వేసే సమయంలో అలాగే పంటలను కోసిన తర్వాతా ఇక్కడికి వచ్చి పండగ చేసుకోవడం ఆనవాయితీ.కాగా వర్షాకాలంలో పంటలకు అనుగుణంగా వర్షాలు కురువని సమయంలో రైతులు ఇప్పటికి ఇక్కడికి వెళ్ళి పూజలు చేస్తారు.చాలా సందంర్భాల్లో కొన్ని రోజులుగా కురువని వర్షం వారు మొక్కులు చెల్లించుకుని ఇంటికి వచ్చే క్రమంలోనే వర్షాలు కురిసాయని చాలా మంది చెబుతూ ఉంటారు.ఈ సొరంగం వద్దకు



వచ్చేవారు నియమనిష్టలతో రావాలని లేకుంటే తేనేటీగలు వచ్చి తప్పు చేసిన వారికి తగిన బుద్ధి చెబుతాయని గిరిజనుల నమ్మకం.ఇంతటి చరిత్ర కలిగిన ఈ అర్జున్‌లొద్ది సొరంగం వద్దకు మన రాష్ట్రం వారే కాకుండా మహరాష్ట్ర నుండి కూడా వచ్చి మొక్కులను చెల్లించుకుంటారు.ఈ సొరంగం ప్రజలకు అత్యంత ప్రీతివంతమైన ఆరాధన స్థలం.ప్రభుత్వం ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి అన్నిసౌకర్యాలను కల్పించి అభివృద్ధి పరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అధికారంలో రావడానికి మహిళందరూ ఏకం కావాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి పార్టి అధికారంలోకి రావాలంటే మహిళందరూ ఏకం కావాలని ఆ పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతమూర్తి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జనకాపూర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ బీజేపి పార్టీ నరేంద్ర మోడి నాయకత్వంలో మహిళల సాధికారకోసం దేశంలోనే ప్రథమ పౌరులుగా ద్రౌవపతి మురుమును రాష్ట్రపతిగా గుర్తించిన ఏకైక పార్టీ తమదేని తెలిపారు. అదే విధంగా దేశంలో అత్యున్నతమైన ఆర్థికశాఖ మంత్రి ఒక మహిళకు ఇవ్వడంతో పాటు 11 మంది మహిళలకు మంత్రి పదవిని ఇచ్చినటువంటి ఘనత తమ పార్టీదే నని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో ప్రతీ మహిళ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి జనరల్ సెక్రటరి చర్ల మురళి, దోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆత్మారాం నాయక్, పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరి కుసుమ విజయ, కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల అధ్యక్షులు గణేష్, రాణి, మౌనిక, లక్ష్మి, జ్యోతి మండల్, మహిళలు పాల్గొన్నారు.



## సామెల భీమయ్య చెట్టి వార్షికోత్సవం

**వాంకిడి,ప్రభాతవార్త :**

వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల కోలం లింబుగూడ గ్రామంలో శక్తి రూపుడై వెలసిన సమేల భీమయ్య చట్టి వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 12.30 గంటలకు భీమయ్య ప్రతిమలకు నువ్వుల నూనుతో అభిషేకం చేసి నైవేద్యం సమర్పించి అనవాయితిగా వస్తున్న ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పూజ, డోలు, గేర్వ, నృత్యాల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ శుభ సందర్భంలో సమెల భీమయ్య స్వామి ఆలయానికి షెడ్, బోర్వెల్ కావాలని కోలాం సంఘం ఉపాధ్యాక్షులు ఆత్రం జల్పత్ రావు, గ్రామస్థులు కోరగా జడ్పిటిసి అజయ్‌కుమార్ ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిసెల కార్తిక్, దుర్గం కమలాకర్, సదాశివ్, సరండి సర్పంచ్ వినోద్, సామలె భీమయ్య పూజారి సిడాం మారుతి, ఆత్రం దేవరావు పటేల్ , పాల్గొన్నారు.



## హెచ్‌డబ్ల్యూఓ సమస్యలను పరిష్కరించడానికి సంఘం కృషి

### ... అధ్యక్షుడు అన్నం శ్రీనివాస్

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం కుమ్రం ఆసిఫాబాద్ జిల్లా యూనిట్ యొక్క సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర సంఘం ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతీ హెచ్‌డబ్ల్యూఓ యొక్క సమస్యలను పరిష్కరించడానికి సంఘం అనునిత్యం కృషిచేస్తుందని వారు తెలిపారు. నూతన సభ్యత్వ నమోదు ప్రక్రియ, నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ విషయాలపై చర్చించడం జరిగిందని, సంఘం యొక్క అభివృద్ధి ప్రతీ ప్రాథమిక సభ్యుల నుండి అందరూ అన్ని విధాలుగా సహకరించవల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి భోగ మధూకర్, ట్రెజరర్ సరిత, వైస్ ప్రెసిడెంట్‌లు ప్రసాద్, విమెన్, చందన, సభ్యులు డి. దేవాజి, జి. వెంకన్న, కృష్ణ ప్రసాద్, రేష్మభాను పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## తిర్యానికి రెగ్యూలర్ ఎంపిడివోను నియమించాలి

### ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కోట్నాక గణపతి

**తిర్యాని,ప్రభాతవార్త;**

తిర్యాని మండలానికి రెగ్యూలర్ ఎంపిడిఓను నియమించాలని ఆదివాసీ



సేన జిల్లా అధ్యక్షులు కోట్నాక గణపతి కోరారు.సోమవారం తిర్యాని మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిర్యాని మండలంలో ఇంచార్జి ఎంపిడివో ఉండడం వల్ల దూర ప్రాంతం నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,అలాగే ఇంచార్జి పాలన వల్ల అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగతుందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తిర్యాని మండలానికి రెగ్యూలర్ ఎంపిడివోను నియమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పర్చకి ఇస్రు,ఆత్రం వినోద్,ఉన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**జైనూర్,ప్రభాతవార్త :**

మారుమూల గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్త చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బగూడాలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావించి గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచన భీంరావు, నాయకులు పెందూర్ దేవురావు, జ్యోతిరాం, వార్డు సభ్యులు గ్రామస్థులు ఉన్నారు.



# అంతరిక్షం వైపుకు తొలి అడుగు వేసిన బెల్లంపల్లి సీఓఈ విద్యార్థి

**- అంతరిక్ష పరిశోధనలు చేసే గొప్ప అవకాశాన్ని పొంది చరిత్ర సృష్టించిన రక్షిత్ సాయి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐయస్‌టి (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ) తిరువనంతపురం కేరళలో సాధించడం ద్వారా అంతరిక్షం వైపుకు తొలి అడుగు వేసిన రికార్డును నమోదు చేసింది తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బెల్లంపల్లి విద్యార్థి జాడి రక్షిత్‌సాయి జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చూపి ఐఐయస్‌టి నందు ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో సీట్ సాధించినట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. పాత ఊట్నూరుకు చెందిన అత్యంత పేద కుంటుంబం నుండి వచ్చిన జాడి రక్షిత్ సాయి ఇస్రో వంటి అంతరిక్ష పరిశోధనలు చేసే శాస్త్రవేత్తగా ఎదగాలన్న తన కలను సీఓఈ బెల్లంపల్లిలో ప్రత్యేక శిక్షణ ద్వారా నిజం చేసుకున్నాడు. అంతేకాకుండా ఈ విద్యార్థి బెల్లంపల్లి సీఓఈ నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కోర్సు సాధించిన మొదటి విద్యార్థిగా గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా సంక్షేమ గురకులాల జాయింట్ సెక్రటరీ కంభంక్పాటి శారధ, ఓఎస్‌డీ చంద్రకాంత్‌రెడ్డి, ఏవి.రంగారెడ్డిలు ప్రత్యేకంగా ఫోన్ ద్వారా అభినందించారు.



## అలరించిన అష్టావధానము

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ కవుల సంఘం 12వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అష్టావధానం, అందరికి అలరించింది. సోమవారం పట్టణంలోని షిర్డి సాయిబాబా మందిరంలో ఆకాసం ఆధ్వర్యంలో నిర్వహించిన అష్టావధానం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కవి గోదు రచయిత స్వీర్గీయ డాక్టర్ వనపర్తి తిరుపతి స్మారక సాహితి పురస్కారంను ప్రముఖ పద్యకవి జయసారధికి ప్రధానం చేసి శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత అష్టావధాని మానుగుల నారాయణ మూర్తి, రేవతి, ఇందారం మధూకర్ శకర్మ, ఆకసం గౌరవ అధ్యక్షులు గుర్రాల వెంకటేశ్వర్లు, వ్యవస్థాపకులు నల్లగొండ రమేష్, అధ్యక్షుడు దర్పల్లి కృష్ణమాచారి , ప్రధాన కార్యదర్శి చిలుకూరి రాధాకృష్ణ చారి, సహాయ కార్యదర్శి కిల్లి వెంకట్‌రావు, సభ్యులు విజయ్‌కుమార్, మాసాడె, మంచికట్ల రాజన్న, నాగోరావ్, కచం సరిత, తాటిపెల్లి జ్యోతి, గుర్రాల హరిప్రియ, జ్యోతి, గుండా మాయ, సాయిని శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో మోసం..!

**కొనుగోలు కేంద్రంలో దోపిడి**

**బయటపడ్డ చేతివాటం**

**ఆగ్రహించిన రైతన్న**

**ఐకెపి అధికారుల నిర్వాకం**

**కాంటాలు స్వాధీనం**

కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

వ్యాపారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలని ప్రభుత వ్ం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో కూడా రైతన్నలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో అమ్ముకునే దగ్గర కూడా మోసాలకు గురవుతున్నాడు. తూకంలో చేస్తున్న మోసం కారణంగా నష్టపోతున్నాడు. దొరికితేనే దొంగలు అన్న చందంగా వ్యవసాయ ఉత్పత్తులను ఖరీదు చేసే వారు తమ గుట్టు బయటపడే వరకు చేతి వాటం చూపుతునే ఉన్నారు. ఏకంగా మహాత్ముడి పేరుతో ఏర్పాటు చేసిన ఒక ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం తూకంలో జరుగుతున్న మోసాన్ని గుర్తించిన రైతన్నలు ఆ గ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగిన సంఘటన కేసముద్రం మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఆ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్ధేషించిన దానికంటే ఎక్కువగా ధాన్యాన్ని రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేసి తూకం జరుగుతున్న తీరును పరిశీలించారు. కాంటా వేసిన బస్తాలను తిరిగి పరిశీలించిన క్రమంలో ఒక్కో బస్తా 46 కెజీలు రావడంతో ఆశ్చర్యపోయారు. ప్రతి బస్తాను 40కిలోల600 గ్రాములు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా ఒక్కో బస్తాను 43 నుండి 46 కెజీలు ఎలా తూకం పెడతారని నిర్వాహకులపై ఆ గ్రహం వ్యక్తం చేసారు. కాంటాలను కేసముద్రం పోలీస్‌స్టేసన్‌కు తరలించారు. కాగా తూకంలో జరిగిన మోసంపై విచారణ చేపట్టి భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేసారు. తూకంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ఈ అధికారులు హామీ ఇచ్చారు.

## పూలాజిబాబా హితబోధనలను నిత్య జీవితంలో అమలు చేయాలి

**ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్**

జైనూర్,ప్రభాతవార్త :



సద్గురు పూలాజిబాబా హితబోధనలను ప్రజలు నిత్య జీవితంలో అమలు చేయాలని ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని పాట్నాపూర్‌లో గల సిద్దేశ్వర ఆలయంలో నిర్వహించిన పులాజిబాబా సమాధి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి మానవులను ఆదరించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే సద్గురు పూజాలిబాబా సూచనలు ప్రజలకు ఎంతో ప్రభావితం చేశామన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆధ్యాత్మీక మార్గంలో నడుస్తూ పూలాజిబాబా ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. సిద్దేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కార్యలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్ఐ మధూకర్, ట్రస్టు అధ్యక్షుడు ఇంగ్లె కేశవ్, తదితరులు ఉన్నారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫారస్‌లు అమలు చేయాలి

**గంగారంలో ఏఐపికెఎస్ ధర్నా**

గంగారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికెఎస్) జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకరన్న డిమాండ్ చేసారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్న డిమాండ్‌తో పాటు పలు రైతు సమస్యలపై గంగారం మండల కేంద్రంలో సోమవారం ఏఐపికెఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకరన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు మద్దతు ధరలు నిర్ణయించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసం కారణంగా రైతాంగం ప్రతి యేటా రూ.3లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు. పేద మధ్య తరగతి రైతుల రుణాలను మాఫీ చేసి రైతు ఆత్మహత్యలను అరికట్టాలన్నారు. కౌలు రైతుల సమస్యలు, మార్కెటింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పోడు రైతులందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలన్నారు. వృద్ధ రైతులకు నెలకు రూ. 5వేల వృద్దాప్య పెన్షన్ అమలు చేయాలన్నారు. అభివృద్ధి పేరిట సేకరిస్తున్న భూములకు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడంతో పాటు సదరు రైతులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసారు. రైతు సమస్యలపై ఈనెల 27న నిర్వహించనున్న ఛలో కలెక్టరేట్‌కు రైతులు పెద్దెత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ల్యాదెల్ల రాజు, ఏఐపికెఎస్ మండల నాయకులు జోగ రాములు, జెజ్జరి సురేష్, రమేష్, సందీప్, రాకేష్, చిన్నల క్ష్మయ్య, వెంకటయ్య, కాంతారావు, లక్ష్మి, సారమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక సమావేశం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాండూర్ మరియు నెన్నెల మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ... ఆయా మండలాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అనునిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటూ మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ అటు ప్రభుత్వాన్ని ఇటు పార్టీని ఏకకాలంలో బలోపేతం చేయాలని సూచించచారు. అలాగే ఈ నెల 29వ తేదీన బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటన ఉన్నందున ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, మండల ఎంపీటీసీలు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వాముల శోభాయాత్ర

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక రాంమందిర్ ఆలయంలో గురుస్వాములు, జడ్పి వైస్ చైర్మన్ కోనేరుకృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయాత్ర వాహనానికి జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, డీఎస్పి కరుణాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, పట్టణ సీఐ రవీందర్ ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్ర సర్‌సిల్క్ రాంమందిర్ నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా కొనసాగి న్యూకాలనీలోని అయ్యప్ప ఆలయానికి చేరుకుంది. అయ్యప్ప గుడిలో మహాహారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ శోభాయాత్రలో అయ్యప్ప స్వాములుచేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు దీపాలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర సందర్భంగా కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ రవీందర్, ఎస్ఐ చంద్రశేఖర్ పోలీసు బందోబస్తు చేపట్టారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని, సమ సమాజ స్థాపన సాధించే వరకు ఈ పోరాటాలు ఆగవని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్ర శ్రావణ్ అన్నారు. సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ ఉద్యమం రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి రాచరికాన్ని బద్దలు కొట్టిన ఘనత కూడా సిపిఐ పార్టీకి ఉందన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాలోతు రవీందర్, చిరంజీవి, శ్రీనివాస్, నరేష్, మహేష్, అశోక్, సాగర్ పాల్గొన్నారు.

## ప్రజల గుండెచప్పుడు సిపిఐ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి పక్షాన ముందుండేది భారత కమ్యూనిస్టు పార్టీ అని జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావల్సిన కూడు, గుడ్డ, ఇంటి స్థలాల కోసం సిపిఐ ఉద్యమిస్తుందని, దోపిడీకి వ్యతిరేకంగా పేదప్రజలకు అండగా గత 98 సం॥లుగా ఉద్యమాలు చేపడుతుందన్నారు. దేశంలోనే పోడు భూముల పట్టాలు, వారి హక్కుల కోసం, స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించడం జరిగిందని, కేంద్రంలోనే మతోన్మాద బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ఎన్నికల హామీలు నెరవేర్చాలని ఆ దిశగా ఎర్రజెండాలో నిజమైన దేశభక్తులు ఉన్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, మండల కార్యదర్శి తండ సందీప్, రవి, శ్రావణ్, ఫాతిమా, లింగ్యా నాయక్, చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, శంకర్, పద్మ, శ్రీనివాస్, సుధారాణి, జమున, పాల్గొన్నారు.



## పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగ

**- జిల్లా కాంగ్రెస్ ఐ మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగ అని శనిగపురం మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ ఐ మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ 9వ వార్డులో వంగవీటి మోహనరంగ 35వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 జూలై 4న కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో జన్మించిన బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా అలుపెరుగని పోరు సాగించారని కొనియాడారు. రంగా పోరాట స్ఫూర్తి నాటి కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవానికి నాంది పలికిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేద ప్రనజలు తమ గుండెల్లో గూడు కట్టుకున్న ఒక విప్లవవాగ్నిని లేకుండా చేశారు. కానీ ఆ విప్లవం రగిల్చిన పోరాట స్ఫూర్తి, తెగింపు, సూర్యచంద్రులున్నంతవరకూ అణగారిన వర్గాల్లో ప్రజ్వరిల్లుతూనే ఉంటుందన్నారు. ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల అభ్యున్నతి కోసమే బ్రతికిన రంగా ఎప్పటికీ చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంశెట్టి ఉప్పలయ్య, శంతన్ రామరాజు, రాశంఎట్టి వీరేందర్, వేల్పుల విష్ణు, తోట సురేష్, ఘంటా శ్రీనివాసరావు, కొక్కు రాంబాబు, సాగర్ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలి

**- అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి కొండపల్లి కేశవరావు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
సర్వేజనా సుఖినోభవంతు అనే బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు ఎదురవుతున్న సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్రాహ్మణ ఎట్రాసిటీ చట్టం తీసుకురావాలని అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి కొండపల్లి కేశవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివాలయ ఆవరణలో ఏప్రిల్ 9న హైద్రాబాద్‌లో పెరేడ్ మైదానంలో జరిగే బ్రాహ్మణ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పాలక మండలిలో బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని, సమాజంలో బ్రాహ్మణ ఉనికిని తెలియచేసేలా బ్రాహ్మణ గర్జనకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు రంగావఝల సుధాకర శాస్త్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దిట్టకవి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లూరి ప్రభాకర్, లక్ష్మాచార్యులు, పుల్లయ్య, పాకాల కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటరమణ, మురళీకృష్ణ, దుర్గాప్రసాద్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## యాదవులు విద్యారంగంలో ముందుండాలి

**- తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్**

*మహబూబాబాద్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
సమాజంలో యాదవ కులస్తులు అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్నారని ముఖ్యంగా విద్యారంగంలో ముందుండాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉన్నప్పుడే అన్ని అవకాశాలు సాధించగలమని, సంఘ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. ఈ సభలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు రేఖ దేవేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి మహేష్, దిలీప్, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల శ్రీకాంత్, పాల్గొన్నారు.



## పేదల పక్షాన పోరాడుతాం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్**

*మరిపెడ, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
పేద, బడుగు, బలహీన వర్గాల కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం నిరంతరం సిపిఐ పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహావరణం ముందు సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు సమరశీల పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఏ పేదవారికి ఆపద వచ్చినా మేమున్నామని భరోసా కల్పించేది కమ్యూనిస్టులేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, యాకయ్య, అంజి, వెంకన్న, రాములు, యుగంధర్, రమేష్, కార్తిక్, నారాయణ, కృష్ణ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు బంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి తిరుపతి రెడ్డి**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతుబంధు పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్. తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20వరకు కొత్తగా పాస్ పుస్తకం వచ్చినవారు ధరణిలో డిజిటల్ సంతకం అయినవారు, పాస్ పుస్తకం వచ్చి గతంలో రైతుబంధుకు ధరఖాస్తులు చేసుకోని రైతులు వెంటనే యాసంగి రైతుబంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాయిచరణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**- తహశీల్దారు పిల్లి రాంప్రసాద్**

*మరిపెడ, డిసెంబర్ 26, (ప్రభాతవార్త):*
నేడు మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ, డోర్నకల్, కురవి, సీరోలు, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాలలోని లబ్దిదారులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ గుడిపుడి నవీన్ రావుతో పాటు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.



## స్నేహితురాలి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త)*
తమ స్నేహితురాలు అకాల మరణానికి గురైతే ఆమె కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయమందించిన సంఘటన మండలంలోని అర్పనపల్లి గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. అర్పనపల్లి గ్రామానికి చెందిన గోపాలమిత్ర సింగని సుధాకర్ భార్య సావిత్రి పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందింది. కాగా ఈ విశయం తెలుసుకున్న ఆమె చిన్ననాటి స్నేహితులు (1997-98 ఎస్ఎస్‌సి బ్యాచ్) ఆమె ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మిత్రులు చాగంటి రాములు, గొట్టం సుభాష్ ఆధ్వర్యంలో స్నేహితులందరు కలిసి సేకరించిన రూ.50వేలను సావిత్రి పిల్లల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలను పిల్లలకు అందజేసారు. వారి చదువులకు అయ్యే ఖర్చును స్నేహితులమంతా కలిసి భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, సుధాకర్, శ్రీనివాస్, జానీ, విజేందర్‌లతో పాటు పలువురు అప్పటి ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది

**- బిఆర్ఎస్ పాలనలో మహిళలపై వివక్ష పెరిగింది**

**- బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ**




**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని,బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ ఆరోపించారు.సోమవారం నగరంలో ఎస్ఆర్ఆర్ బంకెట్ హాల్,సప్తగిరి కాలనీలో,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహిళ మోర్చా కార్యవర్గ సమావేశానికి,ముఖ్య అతిథిగా బొమ్మ జయశ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా బొమ్మ జయశ్రీ మాట్లాడుతూ 9ఏండ్ల పాలనలో కేసిఆర్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రోజురోజుకు మహిళలపై వివక్ష పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల పట్ల ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ,వారి సమస్యల సాధన కోసం మహిళ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహిస్తామని అన్నారు.గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మహిళల ఓట్లను రాబట్టుకోవడానికి అనేక మోసపూరిత హామీలు,వాగ్దానాలు ఇచ్చిందని తెలిపారు.హామీలను అమలు చేయడంలో పూర్తిగా రాష్ట్ర సర్కార్ విఫలమైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను, ముఖ్యమంత్రి కేసిఆర్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ కరువైందని,ఉద్యోగ



అవకాశాలు కల్పించడం లేదని,కొన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళలకు సరైన జీతాలు కూడా, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళల బలోపేతానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కేసిఆర్ ప్రభుత్వం ఆదాయమే లక్ష్యంగా గ్రామల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపట్టి,నిరుపేద ప్రజలను రోడ్డున పడే పరిస్థితులు కల్పిస్తున్నారని ఆరోపించారు.సంపాదించిన డబ్బును మద్యానికి ఖర్చు చేయడంతో అనేక కుటుంబాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.మహిళ సంక్షేమానికి,అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన కార్యచరణ,సాధించిన ప్రగతిపై శ్వేత పత్రం విడుదుల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రధాని నరేంద్రమోదీ మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను, ప్రజల్లోకి బిజెపి శ్రేణులు తీసుకెళ్లారని పిలుపునిచ్చారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి,మహిళ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం చేయాలని అన్నారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, మహిళలకు ప్రభుత్వా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నిర్మలదేవి, దేవిశిల్పా, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా సీనియర్ సిటిజన్స్ హాల్

**- కోట్లాది రూపాయల దుర్వినియోగం**

**- నాయకులకు కనపడదు... అధికారులకు వినపడదు - పాత పనులకు పాతరేనా?**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో నిర్మాణంలో జరగకుండా ఎక్కడిక్కడ ఆగిపోయి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. గత పాలక వర్గం హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన కట్టడాలు పూర్తి స్థాయిలో నిర్మాణం జరగకుండా ఆగిపోయిన కట్టడాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. ప్రస్తుతం ఉన్న పాలక వర్గంలో గతంలో ఉన్న పాలక వర్గం చేపట్టి నిర్మాణాలు నిధులు లేని కారణంగా అప్పటి పనులు అక్కడే ఆగిపోయాయి. గల పాలక వర్గంలో మేయర్ కొంకటి లక్ష్మినారాయణ నేతృత్వంలో విఠల్‌నగర్ సింగరేణి సిక్కు ఆసుపతి వద్ద సీనియర్ సిటిజన్స్ కోసం ఒక సీనియర్ సిటిజన్స్ హాల్ నిర్మించారు. అప్పుడు రామగుండం ఎమ్మెల్యేగా సొమారపు సత్యనారాయణ ఉండగా, కొంకటి లక్ష్మినారాయణ మేయర్‌గా ఉన్న హయాంలో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం రామగుండం కార్పొరేషన్ పరిధిలోసీనియర్ సిటిజన్స్ కోసం అయిదు ప్రాంతాలలో అయిదు సీనియర్ సిటిజన్స్ హాల్స్ నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా విఠల్‌నగర్ ఏరియాలో నిర్మాణం దాదాపు పూర్తి అయిన ఆ హాల్‌ను పట్టించుకోవడం లేదు. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే ప్రస్తుత నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఈ ప్రాంతం వారు కాదు. ఆయనకు గోదావరిఖని పట్టణం గురించి ఏ మాత్రం అవగాహన లేదని చెప్పవచ్చు. ఎందుకంటే ఆయన కర్నూలు జిల్లా నుంచి డాక్టర్‌గా వచ్చి ఇక్కడ ఒక డాక్టర్‌గా స్థిరపడ్డారు. ఆయన కేవలం టిఆర్ఎస్ పార్టీ టికెట్ కోట్లాది రూపాయలు ఇక్కడి ప్రజాప్రతినిధికి ఇచ్చి కార్పొరేటర్‌గా గెలుపొందారు. ఇదంతా ఇక్కడి ఎమ్మెల్యే చేసిన నిర్వాకమే అన్న విషయం అందిరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఇదంతా ఎందుకు అంటే పూర్తిగా అవగాహన లేని స్థానికేతరునికి మేయర్‌గా అవకాశం ఇవ్వడం వల్లనే రామగుండం ఈ స్థాయిలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని భావిస్తున్నారు. ప్రస్తుత నగర మేయర్‌కు గోదావరిఖనిలో ఏ ప్రాంతంలో ఏమి ఉన్నదనే విషయం తెలియదు. అందుకే పాత పాలక వర్గం చేపట్టిన అభివృద్ధి పనులు ఏవి కూడా పట్టించుకోవడం లేదు. ఇక ఎమ్మెల్యే అన్ని చూడాల్సి వస్తుంది. అందుకే ఇదంతా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

# సహకార సంఘం ఎన్నికల లెక్కింపులో ఉద్రిక్తత

**- వేములవాడ రూరల్ బిజెపి అభ్యర్థి గెలుపు ప్రకటనపై రగడ**

**- బిజెపి బీఆర్ఎస్‌ల మధ్య పోటాపోటీ ఆందోళనలు**

**- పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో సద్దుమణిగిన వివాదం**

**వేములవాడ, ప్రభాతవార్త :** సహకార సంఘం ఎన్నికల లెక్కింపు సోమవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టారు. ఉదయం లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండి బిఆర్ఎస్, బిజెపి మధ్య హోరాహోరీ కొనసాగింది. మొత్తం 15 స్థానాలకు గాను 13 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. చందుర్తి, వేములవాడ రూరల్ రెండు స్థానాలలో బిజెపి అభ్యర్థులు స్వల్ప ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించడంతో రీకౌంటింగ్‌కు బీఆర్ఎస్ అభ్యర్థులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య ఉద్రిక్తత నెలకొంది. రీకౌంటింగ్‌కు అధికారులు సన్నద్ధం అవడంతో బిజెపి నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులనఉ అధికారులను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అడ్డదారిలో గెలుపొందే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి నాయకులు కార్యకర్తలు విమర్శించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులను కార్యకర్తలను చెదరగొట్టారు. దీంతో కొద్దిసేపు తెలంగాణ చౌక్‌లో ఆందోళనలు మిన్నంటాయి. వేములవాడ రూరల్ స్థానానికి మొదట బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించిన రీకౌంటింగ్‌లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపొందాడని తెలపడంతో మళ్లీ ఇరుపార్టీల మధ్య ఆందోళనలు మొదలయ్యాయి. బిజెపి మళ్లీ రీకౌంటింగ్‌కు పట్టుబట్టడంతో లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. అదేవిధంగా చందుర్తి స్థానానికి కూడా బిజెపి అభ్యర్థి 18 ఓట్ల తేడాతో టిఆర్ఎస్ అభ్యర్థిపై గెలుపొందినట్లు అధికారిక సమాచారం రాకున్నా ఏజెంట్ల ద్వారా గెలుపు డిక్లర్ అయింది. భాజాపా శ్రేణులు సంబరాలకు సిద్దమవుతున్న తరుణంలో ఆ స్థానానికి కూడా మళ్లీ రీకౌంటింగ్ ప్రారంభించారు. రెండు స్థానాలకు రీకౌంటింగ్‌పై సర్వత్రా ఆందోళనలు రేకెత్తాయి.

# ముక్కోటి ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఆలయ ఈవో కందుల సుధాకర్**



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జనవరి 2న జరిగే ధనుర్మాస ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. ముక్కోటి ఏకాదశి సోమవారం నాడు ఉదయం 5 గంటలకు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారు ఉత్తర (వైకుంఠ) ద్వారం ద్వారా భక్తులకు దర్శన మిచ్చెదరని తెలిపారు. అనంతరం స్వామివారు గరుడ వాహనంపై ఊరే గింపుగా భక్తులకు దర్శనం ఇచ్చి, తదుపరి ప్రాంగణం బయట నుండి తిరిగి ఆలయ ప్రవేశం జరుగునని తెలియజేశారు. అలాగే జనవరి 13న శ్రీ గోదారంగ నాయకుల (అండాళ్) కళ్యాణం జరుపబడునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# నిజమైన అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు

**- డబుల్ ఇండ్ల మంజూరులో పైరవీలకు చోటు లేదు**

**- డబుల్ ఇండ్ల లిస్టులో పేరులేని వారు మీసేవా ద్వారా మళ్లీ ధరఖాస్తు చేయాలి**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిజమైన అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనీ కెసిఆర్ నగర్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు.నిజమైన అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయడం జరుగుతుందన్నారు.డబుల్ ఇండ్ల మంజూరులో పైరవీలకు చోటు లేదని,ఎవరు మోసపోవద్దని అన్నారు.డబుల్ బెడ్ ఇండ్ల లిస్ట్‌లో పేరులేని వారు మీసేవా ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ధరఖాస్తు రసీదును ఎమ్మార్వో లేదా ఆర్డీవో గార్లకు,వార్డు సర్వే అధికారికి అందజేయాలన్నారు.

**రిజర్వేషన్ ప్రకారంగా ఇండ్లు మంజూరు...:** డబుల్ ఇండ్ల నిర్మాణం చివరి దశకు వచ్చిందని, ప్లంబింగ్ పని మిగిలిఉందని అన్నారు.జగిత్యాల పట్టణంలో రేషన్‌కార్డు ఉన్న నిజమైన పేదలకు అందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు వస్తుందన్నారు.అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని, డబుల్ ఇండ్ల కేటాయింపు ప్రక్రియలో ఇల్లులేని పేదలకు వచ్చే విధంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి చేయాలి.ప్రజల భాగస్వామ్యంతోనే డబుల్ ఇండ్ల పంపిణీ విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కుసరి అనిల్,శివ కేసరి బాబు, అల్లే గంగసాగర్,నాయకులు భోగ ప్రవీణ్, ప్రశాంత్‌రావు, తిరుమలయ్య, కూతురు శేఖర్, యంఏ అరిఫ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ పార్టీ నేతల కృతజ్ఞతలు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సొంత భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు సోమవారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొగే రాజయ్య,మండల బిసి సెల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్,మాజీ ఎంపిటిసి మాచర్ల రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

